www.prajanaavaa.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల రూ.5.00

Published from: Hyderabad, Rangareddy, Karimnagar Circulated to: Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి 01 | సంచిక: 16 | ఆదివారం | 16 ఆగస్టు, 2026

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 9014966169



## రక్షణ రంగంలో

# విశ్వశక్తిగా ఎదగాలి

## 'రక్షాశక్తి'తో వికసిత్ భారత్-2047కు బాటలు

- డ్రోన్లు, హైపర్‌సోనిక్ సాంకేతికతల్లో అగ్రస్థానమే ధ్యేయం • 12ఏళ్లలో నాలుగు రెట్లు పెరిగిన రక్షణ ఉత్పత్తి
- రూ.38,424 కోట్లకు చేరుకున్న ఎగుమతులు • ఎర్రకోటలో జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోదీ<



**న్యూఢిల్లీ:** రక్షణ రంగంలో విశ్వశక్తిగా ఎదగాలని, భారత్‌ను ప్రపంచస్థాయి తయారీ కేంద్రంగా తీర్చిదిద్దాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. వికసిత్ భారత్–2047 లక్ష్య సాధనలో 'రక్షాశక్తి'ని కీలక స్తంభంగా అభివర్ణించారు. అధునాతన రక్షణ సాంకేతికతల్లో స్వావలంబన సాధించడంతో పాటు.. ప్రపంచ రక్షణ రంగంలో భారత్ నాయకత్వ స్థానాన్ని అందుకోవాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం జాతినుద్దేశించి ప్రసంగించిన మోదీ.. డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ వ్యవస్థలు, హైపర్‌సోనిక్ రక్షణ సాంకేతికతల్లో దేశం అగ్రస్థానానికి చేరుకోవాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. రక్షణ రంగంలో స్వావలంబనకు ప్రత్యామ్నాయం లేదని ప్రధాని స్పష్టం చేశారు. అంతర్జాతీయ పరిస్థితులు వేగంగా మారుతున్న నేపథ్యంలో ప్రతి దేశం తన ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తోందన్నారు. భారత్ కేవలం ఇతర దేశాలకు మార్కెట్‌గా మిగిలిపోకుండా.. తదుపరి తరం రక్షణ సాంకేతికతలను దేశీయంగా అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రపంచానికి రక్షణ పరికరాలను అందించే ప్రధాన సరఫరాదారుగా భారత్ ఎదగాలని పిలుపునిచ్చారు.

### వేగంగా 'సుదర్శన చక్రం'

దేశీయంగా అభివృద్ధి చేస్తున్న 'సుదర్శన చక్రం' వైమానిక రక్షణ వ్యవస్థ పనులు వేగంగా కొనసాగుతున్నాయని మోదీ తెలిపారు. గత ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ ప్రాజెక్టును ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. దేశంలోని కీలకమైన సైనిక, పౌర స్థావరాలకు రక్షణ కల్పించడం, శత్రువుల నుంచి ఎదురయ్యే ముప్పులకు నిర్ణయాత్మకంగా స్పందించేలా వ్యవస్థను రూపొందిస్తున్నట్లు చెప్పారు.

### 'సప్తధారలే' అభివృద్ధికి బాట

2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ఏడు ప్రధాన రంగాలను మోదీ వివరించారు. తయారీ, వ్యవసాయం–ఆహార శుద్ధి, సాంకేతికత–ఆవిష్కరణలు, మౌలిక వసతులు, రక్షణ, హరిత–నీలి ఆర్థిక వ్యవస్థ, సాఫ్ట్ పవర్ రంగాలను 'సప్తధారలు'గా పేర్కొన్నారు. ఈ రంగాల్లో వేగవంతమైన అభివృద్ధి సాధించడం ద్వారా వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు.



### ఆకాశంలోకి 'మేడిన్ ఇండియా' సీ–295

దేశీయ రక్షణ తయారీ రంగంలో సాధించిన పురోగతికి సీ–295 విమానాన్ని ప్రధాని ఉదాహరణగా ప్రస్తావించారు. 'మేడిన్ ఇండియా' సైనిక రవాణా విమానం సీ–295 విజయవంతంగా గగనతలంలోకి ఎగిరిందని తెలిపారు. భారత వైమానిక దళం కోసం ఎయిర్‌బస్ నుంచి 56 సీ–295 విమానాలను సుమారు రూ.21,935 కోట్లతో కొనుగోలు చేస్తుండగా.. వాటిలో 40 విమానాలను టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్–ఎయిర్‌బస్ భాగస్వామ్యంతో గుజరాత్‌లోని వడోదర తయారీ కేంద్రంలో అసెంబుల్ చేయనున్నారు.

### నాలుగు రెట్లు పెరిగిన ఉత్పత్తి

గత 12 ఏళ్లలో దేశ రక్షణ ఉత్పత్తి దాదాపు నాలుగు రెట్లు పెరిగిందని మోదీ వెల్లడించారు. 2014లో రూ.46 వేల కోట్లుగా ఉన్న దేశీయ రక్షణ ఉత్పత్తి.. 2025–26 ఆర్థిక సంవత్సరంలో రూ.1.78 లక్షల కోట్లకు చేరిందన్నారు. ఇదే సమయంలో రక్షణ ఎగుమతులు కూడా గణనీయంగా పెరిగాయని తెలిపారు. 2025–26లో రక్షణ ఎగుమతులు రూ.38,424 కోట్లకు చేరుకున్నాయని వెల్లడించారు. భారత్ తయారు చేస్తున్న రక్షణ పరికరాలు ప్రస్తుతం సుమారు 100 దేశాలకు చేరుతున్నాయని చెప్పారు.

### మారుతున్న యుద్ధ స్వరూపం

ఆధునిక యుద్ధాలు ఇక కేవలం సరిహద్దులకే పరిమితం కావడం లేదని ప్రధాని హెచ్చరించారు. రిఫైనరీలు, బ్యాంకింగ్ వ్యవస్థలు, డేటా సెంటర్లు, పరిశ్రమలు వంటి కీలక మౌలిక వసతులు కూడా లక్ష్యంగా మారే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో సైబర్ భద్రతను తరువాయి 2లో..



## 'వందేమాతరం'పై బీజేపీ- కాంగ్రెస్ వార్

- సోనియా, రాహుల్, ఖర్గే తీరుపై బీజేపీ విమర్శలు
- దేశ ప్రజలకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని డిమాండ్
- ఆరోపణలను ఖండించిన కాంగ్రెస్..
- ఖర్గేకు కుర్చీ కోసమేనని వివరణ

6



## భాగ్యలక్ష్మి ఆలయం వద్ద లక్షమందితో వందేమాతరం

- దమ్ముంటే అడ్డుకోవాలని ఎంఐఎంకు బండి సవాల్

2

## కృష్ణా, గోదావరి జలాల్లో

# రాజీపడేదే లేదు

- సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది.. 31నెలల కృషి ఫలితాలు కనిపిస్తున్నాయి
- తలసరి ఆదాయంలో అగ్రస్థానంలో ఉన్నాం • రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటదన్న నమ్మకం
- అధికారంలోకి రాగానే 2లక్షల రుణామఫీ చేపట్టాం గోల్కొండలో జెండా ఎగరేసిన సీఎం రేవంత్





జూబ్లీహిల్స్ నివాసంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణ నీటి హక్కుల విషయంలో రాజీపడేది లేదని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి రైతుల కళ్లలో ఆనందం చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గోల్కొండ కోటలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడకలకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరై జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. విద్య, వైద్యం.. ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశాలని తెలిపారు.సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం తమది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గోల్కొండ కోటపై సీఎం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ.. ఈ ప్రభుత్వ 32 నెలల కృషి ఇప్పుడిప్పుడే కనిపిస్తోందని.. తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నామన్నారు. వ్యవసాయాన్ని పండగ చేయాలని నిర్ణయించామని తెలిపారు. రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుందన్న ముఖ్యమంత్రి.. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టామన్నారు. రైతు భరోసా కింద రూ.36వేల కోట్లు పెట్టుబడి సాయం అందించామని చెప్పారు. అలాగే, రైతు సంక్షేమం కోసం రూ.లక్షా 70వేల కోట్లు, రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని వివరించారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రికార్డులు సృష్టించిందని తెలిపారు. కృష్ణా–గోదావరి జలాల్లో రాజీపడే ప్రస్త లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సాధించి తీరుతామన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి రైతుల కళ్లల్లో ఆనందం చూస్తామన్నారు. త్వరలోనే పాలమూరు పూర్తి చేసి నీరందిస్తామని తెలిపారు. వ్యవసాయంతో పాటు ఇళ్లకు ఉచిత కరెంట్ ఇస్తున్నామని, కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డలకు రూ.4,790 కోట్లు అందజేశామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో ఉన్నామని చెప్పుకొచ్చారు. 15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు తరువాయి 2లో..

## రేషన్ కార్డు ఆత్మగౌరవ ప్రతీక

- పేదరికం నిర్మూలించే బలమైన అడుగు
- పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బీఆర్ఎస్
- రేషన్‌కార్డులతో పాటు.. సన్న బియ్యం ఘనత మాదే
- సంక్షేమ కార్యక్రమాలపై అసెంబ్లీలో చర్చకు సిద్ధం
- కేసీఆర్ వస్తే ఎవరేం చేశారో చర్చిస్తాం
- బీజేపీ, బీఆర్ఎస్ నాణేనికి బొమ్మా బొరుస లాంటివి
- సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సీఎం రేవంత్

2

## రాహుల్ రాముడైతే.. జగ్గారెడ్డి హనుమంతుడు

- ప్రజాప్రతినిధిని దూరం చేసుకోవడం ప్రజలు చేసుకున్న దురదృష్టం
- సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు

2

## పరీక్షల అక్రమాలపై విద్యార్థుల సమరం

- హేమంత్ సోరెన్ రాజీనామాకు డిమాండ్
- 20న సీఎం నివాసం ముట్టడికి పిలుపు.. సీబీఐ దర్యాప్తునకు డిమాండ్
- 24 జిల్లాల్లో సీఎం, రాహుల్ దిష్టిబొమ్మల దహనం

6

జార్ఖండ్‌లో నియామక పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ ఆందోళన చేస్తున్న విద్యార్థులు అధికార జేఎంఎం–కాంగ్రెస్ కూటమిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యలపై ప్రభుత్వం రాజకీయాలు చేస్తోందని ఆరోపిస్తూ సీఎం హేమంత్ సోరెన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 20న రాంచీలోని సీఎం నివాసాన్ని ముట్టడించనున్నట్లు ప్రకటించారు. ఆదివారం రాష్ట్రంలోని 24 జిల్లాల్లో సీఎం సోరెన్, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మలను దహనం చేస్తామని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియం నుంచి ఆల్బర్ట్ ఎక్కా చౌక్ వరకు విద్యార్థులు 'తిరంగా యాత్ర' నిర్వహించారు. వేలాది మంది పాల్గొని 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' నినాదాలు చేశారు.





## సమరయోధుల త్యాగాలే స్ఫూర్తి

- జిల్లా కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ

**ప్రజానావ, ఖమ్మం:** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ విధులను నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించడం వెనుక ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని తెలిపారు. దేశం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల సేవలను, త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం ద్వారా లభించిన హక్కులతో పాటు ప్రతి ఒక్కరిపై బాధ్యతలు కూడా ఉన్నాయని అన్నారు. దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ విధులను సమర్థవంతంగా, నిబద్ధతతో, బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని మరింత పెంపొందించాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు ఆత్మగౌరవ ప్రతీక

- పేదరికం నిర్మూలించే బలమైన అడుగు
- పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బీఆర్ఎస్
- రేషన్ కార్డులతో పాటు..సన్న బియ్యం ఘనత మాదే
- సంక్షేమ కార్యక్రమాలపై అసెంబ్లీలో చర్చకు సిద్ధం
- కేసీఆర్ వస్తే ఎవరేం చేశారో చర్చిస్తాం
- బీజేపీ, బీఆర్ఎస్ నాణెళినికి బొమ్మా బొరుస లాంటివి
- సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సీఎం రేవంత్




**ప్రజానావ, సంగారెడ్డి :** స్మార్ట్ రేషన్ కార్డు అనేది వలం ఒక ప్లాస్టిక్ కార్డు లేదా ఉచితంగా బియ్యం పొందే సాధనం మాత్రమే కాదని, పేదరికాన్ని నిర్మూలించే దిశగా వేసిన బలమైన అడుగని సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏ పేదవాడు ఆకలితో అలమటించడదనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ నాడు రేషన్ వ్యవస్థను తీసుకొచ్చిందని అన్నారు. గతంలో ఇందిరాగాంధీని మెదక్ ఎంపీగా గెలిపించడం వల్లే ఈ ప్రాంతం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు. సంగారెడ్డి వేదికగా జరిగిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని లబ్దిదారులకు కార్డులను అందజేశారు. నాయకుడు జగ్గారెడ్డి పర్యవేక్షణలో స్వాతంత్ర్య దినోత్సవం రోజున వేలాదిమంది మహిళల సమక్షంలో ఈ సభ నిర్వహించు కోవడం ఎంతో ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆశయాలను ఆదర్శంగా తీసుకునే తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు వేర్వేరు కాదని, ఆ రెండు పార్టీలు ఒ నాణెళినికి బొమ్మ, బొరుసు లాంటివని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఏనాడైనా పేద ప్రజల ఆకలి తీర్చాలని ఆ పార్టీలు ఆలోచించలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి ఉత్తవ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో దాదాపు 3 కోట్ల 48 లక్షల మంది ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన బియ్యం దొడ్డుగా ఉండి, మనుషులు తినలేక బర్లకు దాణాగా వేసే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు తాము ఇస్తున్న సన్న బియ్యం ప్రతి పేద కుటుంబానికి కడుపు నింపుతోందని వివరించారు. తెలంగాణలో 1.06 కోట్ల మందికి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అత్యాధునిక స్యెరిటీ ఫీచర్లతో వీటిని రూపొందించినట్లు పేర్కొన్నారు. దేశంలో సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. పేదలకు రూ.14,800 కోట్లతో ఉచితంగా సన్నబియ్యం ఇస్తున్నట్లు సీఎం చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చా ఇవ్వడం ప్రారంభించాం. రేషన్ విషయంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాం. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని ఎవరూ తినేవారు కాదు.. పైగా పక్కదారి పట్టేవి. పేదల ఆకలి తీర్చేది ఈ స్మార్ట్ రేషన్ కార్డు. అసలు రేషన్ షాపులు తెచ్చిందే కాంగ్రెస్. పేదలకు డు, గూడు, గుడ్డ ఉండాలని ఇందిరమ్మ ఆలోచన చేశారు. వారికి సంక్షేమం అందించడం మా బాధ్యత. రేషన్ కార్డు అనేది పేదల ఆత్మగౌరవం. వారికి ప్రతినెలా 6 కిలోల చొప్పున సన్నబియ్యం ఇస్తున్నాం. దీని వల్లే మార్కెట్‌లో బియ్యం ధరలు తగ్గాయన్నారు. ల్గ÷తులకు ఎవరేం చేశారో అసెంబ్లీలో చర్చకు సీఆర్ సిద్ధమా?. పదేళ్లలో వూరేం చేశారో.. రెండున్నరేళ్లలో మేమేం చేశామో చర్చిద్దాం అని సవాల్ చేశారు. అతి తక్కువ అప్పుల్లో తెలంగాణ రైతులు ఉన్నారని ంద్రం చెబుతోంది. ంద్రం చెప్పేది బీజేపీ నేతలకు కనిపించడం లేదా అని అన్నారు. రైతులు పండించిన వడ్లకు రూ.90 వేల కోట్లు బదిలీ చేశాం. ఉచిత విద్యుత్ కోసం రూ.30 వేల కోట్లు ఖర్చు చేశాం. గత పాలకులు బతుకమ్మ చీరల్లోనూ కవూషన్లు నొక్కారు. గతంలో పాలపిట్ట చీరలు ఇచ్చాం.. ఈసారి చిలకపచ్చ చీరలు ఇస్తాం. ఆడబిడ్డలకు ఉచిత బస్సు కోసం రూ.11 వేల కోట్లు ఖర్చు చేశాం. ఆనాడు డబుల్ బెడ్‌రూవ్ అంటూ డబ్బా కొట్టారు. పేదలకు డబుల్ బెడ్‌రూవ్ ఇళ్లు రాలేదు కానీ వారికి మాత్రం ఫావ్‌హౌస్లు వచ్చాయి. మేము 7 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తున్నాం. తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరేలేదు. కొత్తగా 2.5 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేశాం. అర్హులైన చేనేత, గీత కార్మికులందరికీ పెన్షన్లు ఇస్తాం అని సిఎం అన్నారు. పదేళ్లపాటు మహిళలకు మంత్రి పదవి ఇవ్వని వారు నేడు మహిళల గురించి మాట్లాడుతున్నారు. సీఆర్ ఇంట్లో అందరికీ ఉద్యోగాలు వచ్చాయి. నిరుద్యోగులకు మాత్రం ఉద్యోగాలు రాలేదు. త్వరలోనే ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం. అగ్గిపెట్టె రావు, అఫురా రావులు వస్తారు.. జాగ్రత్త. వీళ్లకు అగ్గిపెట్టెలు దొరకవు కానీ అమాయక యువతను మాత్రం బలిచేశారు. శవాలపై పెట్టుబడులు పెట్టి అధికారంలోకి రావాలని చూస్తున్నారు. మాట ఇస్తే మట్టిలో కలిసే వరకు నిలబడి ఉంటామని రేవంత్ అన్నారు.. ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేసేందుకు చిత్తశుద్ధితో ఉన్నాం. దుర్మార్గులు, దుష్టులు మాయమాటలతో వస్తారు. యువత అప్రమత్తంగా ఉండాలి. మాయమాటలను నమ్మొద్దు. బీఆర్ఎస్ వాళ్లు చేసిన అప్పులకు రూ.75 వేల కోట్ల వడ్డీ కడుతున్నాం. రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు నడిపిస్తున్నాం' అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉత్తవ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహా, జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ రాముడైతే.. జగ్గారెడ్డి హనుమంతుడు

**ప్రజాప్రతినిధిని దూరం చేసుకోవడం ప్రజలు చేసుకున్న దురదృష్టం**
**సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు**

**ప్రజానావ, సంగారెడ్డి :** జగ్గారెడ్డి లాంటి ప్రజాప్రతినిధిని దూరం చేసుకోవడం ప్రజలు చేసుకున్న దురదృష్టమని సీఎం రేవంత్ అన్నారు. పదవులతో సంబంధం లేకుండా ప్రజల్లో ఉండే నేత జగ్గారెడ్డి అని ప్రశంసించారు. కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా సంగారెడ్డిలో సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన ప్రసంగం ముగించే సమయంలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిపై ప్రశంసలు కురిపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాముడైతే.. జగ్గారెడ్డి హనుమంతుడులాంటి వారని వ్యాఖ్యానించారు. ఓడిపోయినా ప్రజల మధ్యే జగ్గారెడ్డి తిరుగుతున్నారంటూ ప్రశంసించారు. రూ.వెయ్యి కోట్లు ఇచ్చినా జగ్గారెడ్డి లాంటి నాయకుడు దొరకరు. ఆయన్ను ఓడించడం వూ దురదృష్టం. కుటుంబాన్ని కూడా వదిలేసి ప్రజల కోసం తిరిగే నేత. నాయకులకు మార్కులు వేస్తే.. నాకన్నా మంచి మార్కులు జగ్గారెడ్డి వస్తాయి. ఇక్కడేం జరుగుతుందో నాకు తెలియదు గానీ.. జగ్గారెడ్డి ప్రజాజీవితంలో ఉండాలి'అని సీఎం వ్యాఖ్యానించారు.

## స్మార్ట్ కార్డుల పంపిణీలో గందరగోళం

**బీజేపీ నినాదాలతో ఉద్రిక్తత**

**ప్రజానావ, ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లా ంద్రంలో శనివారం నిర్వహించిన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ ఉద్రిక్తత పరిస్థితులకు దారితీసింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తో పాటు జిల్లా ఎమ్మెల్యేలు పాయల్ శంకర్ , అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జ కార్యక్రమంలో పాల్గొన్నారు. రేషన్ కార్డుపై ప్రధాని ఫోటో ముద్రించాలంటూ బీజేపీ కార్యకర్తలు నినాదాలు చేయగా అక్కడే ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు సైతం నినాదాలు చేయడంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. దీంతో కార్యక్రమం మధ్యలోనే నిలిచిపోయింది . రేషన్ బియ్యం పంపిణీలో అధిక వాట ంద్ర ప్రభుత్వానిదేనని, తప్పనిసరిగా ప్రధాని మోదీ ఫోటోను ముద్రించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. పోలీసులు బీజేపీ కార్యకర్తలను అదుపులోకి తీసుకోవడంతో స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచనల మేరకు వారిని విడిచి పెట్టడంతో వివాదం సద్దుమణిగింది. తిరిగి ఈ కార్యక్రమాన్ని అధికారులు కొనసాగించారు .



## 370 ఆర్టికల్ రద్దు చేయకుంటే పీవోకే కలిసేది

**కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు**

**శ్రీనగర్:** పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ పరిస్థితులపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా, రాష్ట్ర హోదాను 2019లో రద్దు చేయకపోయి ఉంటే.. ఇప్పుడు పీవో ప్రజలు జమ్మూకశ్మీర్‌లో తిరిగి విలీనం కావాలని కోరుతూ ఉద్యమించేవారని ఆయన అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శ్రీనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఒమర్ అబ్దుల్లా ఈ వ్యాఖ్యలు చేశారు. పీవోలో ప్రజాస్వామ్య హక్కుల కోసం ఆందోళన చేస్తున్న ప్రజలపై జరుగుతున్న పరిణామాలు తనను బాధిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అక్కడ పలువురు ప్రాణాలు కోల్పోగా, మరికొందరు గాయపడి జైలుకు వెళ్లాల్సి వచ్చిందని చెప్పారు. 1947లో పాకిస్థాన్ నుంచి వచ్చిన ఆక్రమణదారులను ఎదుర్కొన్న కశ్మీరీ ప్రజలను ఒమర్ అబ్దుల్లా గుర్తుచేసుకున్నారు. తన తాత, జమ్మూకశ్మీర్ తొలి ప్రధానమంత్రి షేక్ మహ్మద్ అబ్దుల్లా నేతృత్వంలోని కశ్మీరీలు ఆక్రమణదారులను ఎదుర్కొన్నారని చెప్పారు. భారత సైన్యం కశ్మీర్‌కు చేరుకోవడానికి ముందే స్థానిక ప్రజలు తమ ప్రాంతాన్ని రక్షించేందుకు పోరాడారని ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. 2019లో జమ్మూకశ్మీర్ రాష్ట్ర హోదా, ప్రత్యేక హోదాను రద్దు చేయకపోయి ఉంటే.. ఈ రోజు పీవో ప్రజలు జమ్మూకశ్మీర్‌లో తిరిగి విలీనం కావాలని కోరుతూ ఉద్యమించేవారని అన్నారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో పీవోకు సంబంధించిన స్థానాలను ఖాళీగా ఉంచామని, ఏదో ఒక రోజు అవి భర్తీ అవుతాయని ఆశిస్తున్నామని తెలిపారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను, ఇతర రాజ్యాంగపరమైన హామీలను పునరుద్ధరించేందుకు తమ ప్రభుత్వం పోరాటం కొనసాగిస్తుందని ఒమర్ అబ్దుల్లా స్పష్టం చేశారు. జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని చెప్పారు. కాగా, ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యలను జమ్మూకశ్మీర్ బీజేపీ నేత, అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు సునీల్ శర్మ తప్పుపట్టారు. స్వాతంత్ర్య దినోత్సవం వంటి జాతీయ పర్వదినాన్ని రాజకీయ వ్యాఖ్యలకు ఉపయోగించడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు.

# కీలక బాధ్యతగా ఉద్యోగ నియామకాలు

- ఇప్పటి 72 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
- గ్రూప్ పరీక్షలను సమర్థంగా నిర్వహించాం
- త్వరలోనే ఇంటర్‌నేషనల్ స్పోర్ట్స్ నిర్వహణ
- ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం
- తెలంగాణ రైజింగ్–2047' దిశగా అడుగులు వేస్తున్నాం
- గోల్కొండ కోట నుంచి ప్రజలనుద్దేశించి సిఎం రేవంత్ ప్రసంగం



**ప్రజానావ, హైదరాబాద్ :** ఉద్యోగ నియామకాలను ప్రభుత్వం అత్యంత కీలక బాధ్యతగా తీసుకుందని, ఇప్పటి వరకు 72 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. గ్రూప్1, గ్రూప్–2, గ్రూప్–3, గ్రూప్–4, మెగా డీఎస్సీ నియామకాలను విజయవం తంగా నిర్వహించి నియామక పత్రాలు అందించామని తెలిపారు. యువతకు నైపుణ్యం, ఉద్యోగాలు కల్పించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలను అప్‌గ్రేడ్ చేస్తున్నామని వివరించారు. గచ్చిబౌలి స్పోర్ట్స్ అకాడవూ, యంగ్ ఇండియా డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ స్కిల్లింగ్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని, త్వరలోనే తెలంగాణ వేదికగా యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ 2026 నిర్వహించబోతున్నామని చెప్పారు. గోల్కొండకోటలో త్రివర్ణ పతాకం ఎగురవేసిన సిఎం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వైద్యరంగంలో ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని, నిమ్స్‌లో 2,000 పడకల నూతన ఆసుపత్రి నిర్మాణంతో పాటు వరంగల్, సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మిస్తున్నామని తెలిపారు. కొత్తగా 8 మెడికల్ కళాశాలలు, 16 నర్సింగ్ కళాశాలలు, 28 పారామెడికల్ కళాశాలలను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. దక్షిణ భారతదేశంలోనే తొలి కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్ నిర్వహణ ఇందుకు నిదర్శనమని, ఇప్పటి వరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 5.18 లక్షల మందికి రూ.2,526 కోట్ల సాయం అందించామని వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులకు సరికొత్త సాంతికత, వనరులను అందిస్తున్నామని సీఎం చెప్పారు. సైబర్ నేరాలు, ఆహార కల్తీని ఎదుర్కొనేందుకు డ్రగ్స్ కంట్రోల్, సైబర్, ఆహార కల్తీ నియంత్రణ లను ఒ గొడుగు కిందకు తీసుకువస్తున్నామని తెలిపారు. ఓఆర్‌ఆర్‌పై ప్రమాదాలు తగ్గించేందుకు హైవే ట్రాఫిక్ మేనేజ్‌మెం ట్ సెంటర్లు, మహిళల భద్రతకు షీ టీవ్స్, పిల్లల అనుల న్యాయస్థానాల ఏర్పాటులో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల శ్రద్ధతో నిర్ణయాలు తీసుకుంటున్నా మని, పీఆర్‌సీ, పెన్షన్లు, హెల్త్ స్కీవ్ వంటివి అమలు చేస్తున్నామని తెలిపారు. 36 సచివాలయ శాఖల్లో 100 శాతం ఈ–ఆఫీస్ అమలు చేశామని, ఈ నెల 17వ తేదీ నుండి అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో 'ప్రజావాణి' ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో రెండో దశ, మూసీ పునరుజ్జీవనం, చెరువుల పరిరక్షణకు 'హైడ్రా' ఏర్పాటు వంటి చర్యలు చేపడుతున్నామని సీఎం వివరించారు. పారిశ్రామికం గా టి–ఐడియా ద్వారా రూ.1.29 లక్షల కోట్ల పెట్టుబ డులు, తెలంగాణ గ్లోబల్ ఏఐ సమ్మిట్ ద్వారా రూ.5.75 లక్షల కోట్ల ఒప్పందాలు సాధించామని, 2025–26లో ఐటీ ఎగుమతులు రూ.3.97 లక్షల కోట్లకు చేరాయని వెల్లడించారు. తొలి సమగ్ర టూరిజం పాలసీ 2025 తీసుకువచ్చామని, సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చాలనే సంకల్పంతో 'తెలం గాణ రైజింగ్–2047' దిశగా అడుగులు వేస్తున్నామని, అందరి సహకారంతో రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని సీఎం ప్రసంగాన్ని ముగించారు.

## గోల్కొండ కోటలో త్రివర్ణపతాకం రెపరెప

గోల్కొండ కోటలో 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోల్కొండ కోటపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఇక, గోల్కొండ కోటపై తొలిసారిగా 'వందేమాతరం' గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కోట ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. 80వ స్వాతం త్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ తెలం గాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య వేడుకలు ప్రజల్లో నూతన ఉత్సాహం, చైతన్యం నింపాలన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి కొత్త ఊపునివ్వాలని ఆకాంక్షించా రు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించు కోవాలని పిలుపునిచ్చారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ దేశభక్తి, పరస్పర గౌరవం పెంపొందించాలని అన్నారు. అసమానతలు లేని శాంతియుత, సౌభ్రాతృత్వ భారతదేశాన్ని నిర్మించాలని తెలిపారు. సమరయోధుల త్యాగాలకు అదే నిజమైన నివాళి అని సీఎం వ్యాఖ్యానించారు. సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వంతో 80వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోవాలని ఆకాంక్షించారు. నవ భారత నిర్మాణంలో ప్రతి పౌరుడు కర్తవ్యనిష్ఠతో ముందుకు సాగాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## భాగ్యలక్ష్మి ఆలయం వద్ద లక్షమందితో వందేమాతరం

**దమ్ముంటే అడ్డుకోవాలని ఎంఐఎంకు బండి సవాల్**

**ప్రజానావ, హైదరాబాద్ :** పాతబస్తీ భాగ్యలక్ష్మి ఆలయం వద్ద లక్షలాది మందితో సామూహిక వందేమాతరం గీతాలాపన చేయిస్తానని ంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఎంఐఎం నేతలారా.. దమ్ముంటే అడ్డుకోండని సవాల్ విసిరారు. వందేమాతరం గీతాన్ని అవమానిస్తే 3 ఏళ్ల జైలు శిక్ష, జరిమానా తప్పదన్నారు. చట్ట ప్రకారం వ్యవహరించే తమను మతతత్వవాదులంటారా అని మండిపడ్డారు. స్మార్ట్ రేషన్ కార్డులపై సీఎం, మంత్రుల ఫొటోలు ఎందుకని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మితే ఊడిపోయేదని ఎద్దేవా చేశారు. కర్ణాటకలో సిద్ధరామయ్య హయాంలో రూ.వందల కోట్లతో తయారుచేసిన స్మార్ట్ కార్డులన్నీ నిరుపయోగమయ్యాయని గుర్తు చేశారు. తెలంగాణలో దాదాపు 2 కోట్ల మందికి ంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం ఇస్తోందన్నారు. రేషన్ కార్డులపై మోదీ ఫొటో ఎందుకు పెట్టడం లేదో చెప్పాలన్నారు. ంద్రం ఇచ్చే బియ్యం వూకు అవసరం లేదా అని ప్రశ్నించారు.

## నేడు తెరుచుకోనున్న శబరిమల ఆలయం

**తిరువనంతపురం :** కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప ఆలయం ఆదివారం తెరుచుకోనుంది. చింగం మాస పూజల నిమిత్తం ఆలయాన్ని తెరుస్తున్నామని, భక్తులకు సౌకర్యాలు కలిపించేందుకు ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డ్ (టీడీబీ), ఎస్ఆర్‌టీసీ తగిన ఏర్పాట్లు చేస్తున్నాయని అధికారులు తెలిపారు. ఆలయ పూజారి కందరారు బ్రహ్మదత్తన్ సమక్షంలో ఆలయ ప్రధాన పూజారి ప్రసాద్ ఈడీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఆలయాన్ని తెరుస్తారని టీడీబీ ఓ ప్రకటనలో తెలిపింది. మలయాళ నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకొని ఈనెల 17న ఉదయం 5 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. చింగం మాస పూజలు ముగిశాక ఆగస్టు 21 రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసివేసి, తిరిగి ఓనం పండుగ పూజల కోసం ఈనెల 24న తెరుస్తారు.



## ఒలంపిక్స్‌లో ప్రతి క్రీడలో భారత భాగస్వామ్యం ఉండాల్సిందే

**న్యూఢిల్లీ :** స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ భారత క్రీడా రంగానికి ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని నిర్దేశించారు. 2036లో జరిగే ఒలింపిక్స్‌లో ప్రతి క్రీడలో భారత భాగస్వామ్యం ఉండేలా చూసుకోవాలన్నారు. ఇందులో భాగంగా ప్రతిభ ఉన్న వారిని గుర్తించి, వారికి మెరుగైన శిక్షణ, సౌకర్యాలు అందించేందుకు జాతీయస్థాయిలో టాలెంట్ ఐడెంటిఫిషన్ ప్రోగ్రావ్‌ను ప్రకటించారు. క్రీడా ప్రపంచంలో భారత్ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటోంది. ప్రపంచవేదికలపై మన జాతీయ గీతాన్ని తరచూ వింటుంటాం. మన మువ్వన్నెల జెండా ఎగరవేయడం చూస్తున్నాం. టాప్స్(÷జీసణ।బి క్షపూతిఇ ఖనీటతిబీప ÷ఇ౭।ప।) గొప్ప విజయాన్ని సాధించింది. ఖేలో ఇండియా గేవ్స్, యూనివర్సిటీ గేవ్స్, బీచ్ గేవ్స్, వింటర్ గేవ్స్, స్పోర్ట్స్ మెడిసిన్, స్పోర్ట్స్ న్యూట్రిషన్ ఇలా ఏ రంగంలోనైనా భారతదేశం వేగంగా దూసుకుపోతోంది. 2036లో ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు మనం డా పోటీపడుతున్నాం. 2030లో కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇస్తున్నాం. ఒలింపిక్స్‌లో దాదాపు 40 క్రీడాంశాలు, సుమారు 350 ఈవెంట్లు ఉంటాయి. అయితే చాలా క్రీడల్లో కనీస అర్హత సాధించలేక పోతున్నందున.. మూడింట రెండొంతుల గేవ్స్‌లో మనం పోటీ డా పడలేకపోతున్నాం. 2036లో మనం కనీసం మూడు వంతుల ఈవెంట్లలో పాల్గొనాలని నిర్ణయించుకున్నాం. టాలెంట్ హంట్‌తో దేశంలోని ప్రతిచోట నుంచి 5 నుంచి 15 ఏళ్ల వయసు గల ప్రతిభావంతులను గుర్తిస్తాం.

## రక్షణ రంగంలో విశ్వశక్తిగా ఎదగాలి

(మొదటిపేజీ తరువాయి)

బలోపేతం చేయడంతో పాటు దేశీయంగా రక్షణ పరికరాల అభివృద్ధి, సైనిక సామర్థ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఆధునిక ముప్పులను సమర్థంగా ఎదుర్కొనేందుకు దేశవ్యాప్తంగా విస్తృత పౌర రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు మోదీ ప్రకటిం చారు. గత శతాబ్దపు యుద్ధాల అవసరాలకు అనుగుణంగా రూపొందిన ప్రస్తుత సివిల్ డిఫెన్స్ వ్యవస్థలు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రూపాంతరం చెందాల్సిన అవస రం ఉందన్నారు. ఆధునిక సాంకేతికతపై శిక్షణ పొందిన భారీ స్వచ్ఛంద పౌర రక్షణ బలగాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

**దేశ నిర్మాణంలో 'నారీశక్తి'**

దేశ నిర్మాణంలో మహిళల పాత్ర గణనీయంగా పెరుగుతోం దని ప్రధాని అన్నారు. రక్షణ రంగంలోనూ మహిళలు తమ సామర్థ్యాన్ని నిరూపిస్తున్నారని పేర్కొన్నారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ నుంచి పట్టభద్రులవుతున్న యువతులు సైన్యంలో నాయకత్వ బాధ్యతలు చేపట్టేందుకు తమ సామర్థ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని చాటుతున్నారని మోదీ తెలిపారు.

## కృష్ణా, గోదావరి జలాల్లో రాజీపడేదే లేదు

(మొదటిపేజీ తరువాయి)

మంజూరు చేశామని,2 విడతల్లో 5.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ్యర్ పరిధిలో ఇందిరమ్మ టవర్లు నిర్మించి అందించనున్నామని తెలియజేశారు. దేశంలోనే తొలిసారి తెలంగాణలో కులగణన జరిగిందని.. తెలంగాణ ఒత్తిడి వల్లే ంద్రం జనగణనలో కులగణన చేర్చిందని తెలిపారు. కొత్తగా 2.50లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేస్తున్నామన్నారు. సినీ కార్మికుల సంక్షేమం కోసం త్వరలో బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. విద్యా సూచీలో 21 నుంచి 14వ స్థానానికి తెలంగాణ చేరిందని రేవంత్ తెలిపారు. నియోజకర్గానికొక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. స్కూళ్లలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం పెడుతున్నామని, 100కు పైగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు నిర్మించే యోచనలో ఉన్నామని చెప్పారు. అక్రమాలు జరగకుండా ఉండేలా ప్రక్షాళన చేశామన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేం దుకు సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటి ఉస్మానియా కొత్త ఆసుపత్రి భవనం నిర్మాణంలో ఉంది. 8 కొత్త మెడికల్ కాలేజీలకు భవనాలు నిర్మిస్తున్నాం. విద్యా సూచీలో 21వ స్థానంలో ఉన్న తెలంగాణ 14కు చేరుకుంది. నియోజకవర్గానికొక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టాం. వందకు పైగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మించే లక్ష్యంతో ఉన్నాం. ప్రభుత్వ స్కూళ్లలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం పెడుతున్నాం. అక్రమాలు జరగకుండా టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని అన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహించాం. త్వరలో జరిగే ఖేల్ ఇండియా పోటీలకు హైదరాబాద్ అతిథ్యం ఇస్తుంది. టీఎస్ ఐపాస్ ద్వారా రూ.1.95 లక్షల కోట్ల పెట్టుబ డులు సాధించాం. మరో 78వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి. ప్రఖ్యాత సంస్థలు హైదరాబాద్ జీసీసీలు ఏర్పాటు చేస్తున్నాయి. నగరంలో ఇప్పటి 355కు పైగా జీసీసీలు పనిచేస్తున్నా యి. అమెజాన్ సంస్థ రాష్ట్రంలో 7 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే ఉక్కు సంకల్పంతో ఉన్నాం. మహిళలను ఆర్టీసీ అద్దె బస్సులకు యజమానులు గా చేశాం. 15 లక్షలకు పైగా కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేశాం. రెండో విడత కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఇవాళే ప్రారంభించుకుంటున్నాం. వృద్ధ తల్లిదండ్రుల కోసం చట్టం చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని సీఎం వివరించారు.

# బ్రిటన్ పాలనపై భారతీయులకు క్షమాపణ చెప్పాలి

**తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత**



ప్రజానావ, హైదరాబాద్ : భారతీయులపై రెండు వందల ఏళ్లపాటు బ్రిటిష్ పాలనలో జరిగిన అఘాయిత్యాలకు బ్రిటన్ రాజు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆమె మాట్లాడారు. దేశం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఎంతోమంది పూర్వీకుల త్యాగాలు, పోరాటాల ఫలితమని పేర్కొన్నారు. భారత చరిత్ర, సంస్కృతి, స్వాతంత్ర్య ఉద్యమ గొప్పతనాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, చరిత్రను తెలుసుకున్నప్పుడే భవిష్యత్తును సమర్థంగా నిర్మించగలమన్నారు. జలియన్‌వాలాబాగ్ ఘటనలో వందలాది మందిని హతమార్చడం, కృత్రిమ కరువులకు కారణమై వేలాది మంది ప్రాణాలు కోల్పోయేలా చేయడం, రెండు ప్రపంచ యుద్ధాల్లో భారత సైనికులను వినియోగించడం వంటి బ్రిటిష్ పాలన నాటి ఘటనలను ప్రజలు గుర్తుంచుకోవాలని కవిత అన్నారు. స్వాతంత్ర్యం ఇస్తామని హామీ ఇచ్చి ఆ మాటను నిలబెట్టుకోలేదని పేర్కొన్నారు. శాంతియుతంగా స్వాతంత్ర్యం కోసం పోరాడిన భారతీయులపై బ్రిటిష్ పాలకులు ఎన్నో అరాచకాలకు పాల్పడ్డారని, వాటికి బ్రిటన్ రాజు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత్ నుంచి కొల్లగొట్టుకెళ్లిన కోహినూర్ వజ్రంతో పాటు ఇతర సంపదను తిరిగి భారతదేశానికి అప్పగించాలని కోరారు. బ్రిటిష్ పాలనలో ఒకే భూభాగంగా ఉన్న భారత్, పాకిస్థాన్‌లను ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా విభజించడం ద్వారా రెండు దేశాల మధ్య శాశ్వత వైరుధ్యాలకు కారణమయ్యారని విమర్శించారు. ఉద్యమానికి ఎన్నో ఎదురుదెబ్బలు తగిలినా పట్టు వదలకుండా పోరాడిన ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఎప్పటికీ గుర్తుంచుకోవాలని, స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను వాస్తవాలతో సహా పిల్లలకు తప్పనిసరిగా వివరించాలని కవిత పిలుపునిచ్చారు.

# వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

- **గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా**
- **ఆరోగ్యకరమైన, ఆత్మనిర్భరమైన తెలంగాణ నిర్మాణానికి కృషి చేయాలి**





ప్రజానావ, హైదరాబాద్: వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలనీ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు. శనివారం లోక్ భవన్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ ఘనంగా జరిగింది. పోలీసులు గౌరవ వందనం స్వీకరించిన తర్వాత రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా* జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. గవర్నర్ సతీమణి మతి జానకి శుక్లా, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం దాన కిషోర్, సంయుక్త కార్యదర్శి కె శశీకిరాణాచారి, లోక్ భవన్ అధికారులు, ఉద్యోగులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల రాష్ట్ర ప్రజలకు, దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని ఇచ్చారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులను స్మరించుకుంటూ వారి త్యాగం, ధైర్యం, దేశభక్తి స్ఫూర్తితో అభివృద్ధి చెందిన, ఆత్మనిర్భరమైన భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధులు,, జాతీయ నాయకుల అపార త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ బలమని, ఈ విలువలతో ప్రపంచానికి భారత్ మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా కొనసాగుతూ ప్రపంచంలోని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా వేగంగా ముందుకు సాగుతోందని గవర్నర్ పేర్కొన్నారు. 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు దేశం ఆత్మవిశ్వాసంతో పయనిస్తోందన్నారు.

### తెలంగాణ కీలక వృద్ధి కేంద్రం

దేశ అభివృద్ధి ప్రస్థానంలో తెలంగాణ కీలక 'గ్రోత్ ఇంజిన్'గా ఎదిగిందని గవర్నర్ తెలిపారు. హైదరాబాద్ దేశంలోని ప్రముఖ వృద్ధి కేంద్రాల్లో ఒకటిగా బలమైన స్థానాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. దేశంలోనే యువ రాష్ట్రంగా ఉన్నప్పటికీ తెలంగాణ తక్కువ కాలంలో ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులతోపాటు ఐటీ, కృత్రిమ మేధస్సు, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ రంగాల్లో హైదరాబాద్ విస్తరిస్తోందన్నారు. ఆవిష్కరణలు, సాంకేతికత, అభివృద్ధిలో తెలంగాణ ప్రపంచ స్థాయి కేంద్రంగా ఎదుగుతోందని చెప్పారు. టీబీ, మాదకద్రవ్యాలపై ప్రజా ఉద్యమం అవసరం ఆర్థిక, సాంకేతిక అభివృద్ధితోపాటు సమాజ ఆరోగ్యం, యువత సాధికారతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని గవర్నర్ అన్నారు. 'టీబీ ముక్త్ భారత్', 'నశా ముక్త్ భారత్' వంటి జాతీయ కార్యక్రమాలను తెలంగాణలో విస్తృత ప్రజా ఉద్యమాలుగా తీర్చిదిద్దడం తన ప్రత్యేక ప్రాధాన్యాల్లో ఒకటని తెలిపారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటంతోపాటు టీబీ వంటి వ్యాధులను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజలు, సంస్థలు, యువత పెద్దఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

### జవాన్ల త్యాగాలను కొనియాడిన గవర్నర్

దేశ భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఉందని గవర్నర్ పేర్కొన్నారు. దేశ సరిహద్దుల్లో నిరంతరం విధులు నిర్వహిస్తున్న సాయుధ దళాలు, భద్రతా బలగాల వీరత్వాన్ని గవర్నర్ ఈ సందర్భంగా కొనియాడారు.వారి అప్రమత్తత, త్యాగాల వల్లే దేశం అభివృద్ధి పథంలో నిర్భయంగా ముందుకు సాగుతోందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకం సాక్షిగా దేశాన్ని అభివృద్ధి చెందిన, ఆరోగ్యకరమైన, ఆత్మనిర్భరమైన, సమృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని గవర్నర్ పిలుపునిచ్చారు. 'వికసిత్ భారత్' లక్ష్య సాధనతోపాటు ఆరోగ్యకరమైన, ఆత్మనిర్భరమైన, సమృద్ధమైన తెలంగాణ నిర్మాణానికి సమష్టిగా కృషి చేయాలని కోరారు.

### జెండా పండుగ, అన్నదానం, నృత్యార్చనతో

# ఘనంగా అలరించిన అన్నమయ్యపురం

**భక్తిరసంతో అలరించిన నటరాజ నృత్య నికేతన్ నృత్యార్చన**



ప్రజానావ, హైదరాబాద్ : మాదాపూర్, అన్నమయ్యపురం: పద్మ డా. శోభారాజు గారి ఆధ్వర్యంలో అన్నమయ్యపురంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం జాతీయ పతాకావిష్కరణ, మధ్యాహ్నం భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ, సాయంత్రం నటరాజ నృత్య నికేతన్ ఆధ్వర్యంలో నృత్యార్చన కార్యక్రమాలు నిర్వహించా రు. ఉదయం జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని దేశభక్తి భావంతో నిర్వహించగా, మధ్యాహ్నం అన్నమయ్యపు రానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని అందించారు. సాయంత్రం నిర్వహించిన నృత్యార్చన కార్యక్రమం భక్తిమయ వాతావరణంలో ఆకట్టుకుంది. అనంతరం నటరాజ నృత్య నికేతన్‌కు చెందిన శిష్యులు భక్తిరసభరితమైన అన్నమయ్య సంకీర్తనలకు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇచ్చి స్వరసిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి నృత్య కైంకర్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్ర మంలో సారా తిలక్, అక్షయ ఎన్., రిత్విక బాలివాడ, నివేదా పొనుగోటి, జి. మానస్వి, జి. గాయత్రి రెడ్డి, క్షిత రెడ్డి, భువిక వల్లూరి, వి. లలిత, ఎం. హర్షిత, దూతి పాలడుగు, మిరియాల నామస్వి సాయి, అదితి సంహిత, సుహాన్వి ఎస్., హిత చంద్రశే ఖర్, ఎస్. అన్విత, కాంశిక, పి. సాధ్వీక, సాయి అన్విత నాదిం పల్లి, సాయి చైత్ర నాదింపల్లి, ఎ. జోషిత, రిషిక, నామ స్వి జోస్యుల, శరణ్య జ, రావూరి దాక్షిణ్య, కోమల్‌సాయి కుకుట్ల, బి. వంశిక, ప్రణమ్య రెడ్డి (నైనీ), ఒదూరి ప్రభా వర్ణిక, తన్వి ఎం., సంజన గాజుల, త్వారిత వేముల, ఎ. రిషి , పెయ్యాల చెర్విత్వల్లి, ఎం.ఎల్. స్నేహారెడ్డి, వి. వెంకట హన్విక, తన్వి గణేశుని, యోక్షిత యరగోగు, జాహ్నవి ప్రియ పాల్గొని నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.

**కళాకారులకు అభినందనలు**

ఈ సందర్భంగా అన్నమాచార్య భావనా వాహిని పక్షాన కళాకారులను అభినందించారు. అన్నమయ్య సంకీర్తనలను నృత్యరూపంలో భక్తులకు చేరువ చేస్తున్న నటరాజ నృత్య నికేతన్ గురువులను ప్రశంసించారు. కార్యక్రమం ముగింపులో స్వరసిద్ధి వేంకటేశ్వర స్వామివారికి అంగనలీరే మంగళహారతి సమర్పించారు. అనంతరం విచ్చేసిన భక్తులందరికీ ప్రసాద వితరణ చేసి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ముగించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ, అన్నదానం, ఆధ్యాత్మిక పారాయణాలు, కూచిపూడి నృత్యార్చనలతో అన్నమయ్యపురం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పింది.





లోక్‌భవన్‌లో నిర్వహించిన ఎట్ హోమ్ కార్యక్రమంలో గవర్నర్ ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథంతో ప్రజానావ స్టేట్ బ్యూరో చీఫ్ బందెల శ్రీరామ్

# లోక్ భవన్‌లో గవర్నర్ తేనీటి విందు

**హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని లోక్ భవన్‌లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా 'ఎట్ హోమ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన అతిథులకు గవర్నర్ తేనీటి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి నివాస్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. అలాగే ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ఉన్నతాధికారులు, ఇతర ఆహ్వానితులు పాల్గొన్నారు.

-ప్రజాననావ, హైదరాబాద్



పంద్రాగస్టు సందర్భంగా బోయినపల్లిలోని అభ్యుదయ స్పెషల్ స్కూల్‌లో నిర్వహించిన క్యారమ్స్ గేమ్‌లో మొదటి బహుమతి అందుకున్న బొడ్డుపెల్లి వినయ్

# 25పోలీస్ శాఖలో విశేష సేవలందించిన పోలీస్ అధికారులకు పతకాలు

**పథకాలు అందజేసిన ప్రభుత్వ ఆది నివాస్**



ప్రజానావ, సిరిసిల్ల : విధి నిర్వహణలో అంకితభావంతో, కష్టపడి పనిచేసే పోలీస్ అధికారులు, సిబ్బందికి వారి సేవలకు తగిన గుర్తింపు లభిస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అది నివాస్ అన్నారు. పోలీస్ శాఖలో విధి నిర్వహణలో విశేషమైన సేవలు అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్ఠాత్మకమైన పోలీస్ సేవా పతకాలకు ఎంపికైన జిల్లా పోలీస్ అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది నివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పతకాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖలో విశేష సేవలు అందించి ప్రతిష్ఠాత్మకమైన పోలీస్ సేవా పతకాలకు ఎంపికైన అధికారులను ప్రభుత్వ విప్ అది నివాస్ అభినందించారు.

### పోలీస్ సేవా పతకాలకు ఎంపికైన అధికారులు

నక్క రాజేందర్, హెడ్ కానిస్టేబుల్ (ముస్తాబాద్ పోలీస్ స్టేషన్) ఉత్తమ సేవా పతకం, నాగేశ్వరరావు, (కమ్యూనికేషన్ ఎస్ఐ) సేవా పతకం, భూక్య లత, హెడ్ కానిస్టేబుల్ (ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్) సేవా పతకం, నివాస్ (బోయినపల్లి పోలీస్ స్టేషన్) సేవా పతకం అందుకున్న వారిలో ఉన్నారు.

# జాతీయ జెండాను ఎగరేసిన కలెక్టర్



ప్రజానావ, సిరిసిల్ల : భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జాతీయ జెండాను శనివారం ఎగురవేశారు. భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి.. జాతీయ జెండాను ఎగురవేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం, జడ్పీ కార్యాలయం ఆవరణలో ఎగురవేశారు. పలువురు విద్యార్థులకు నోట్ బుక్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్ఓ జయ, ఏవో రాంరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- **జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది నివాస్**

ప్రజానావ, సిరిసిల్ల: సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్‌లో స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది నివాస్ ముఖ్య అతిథిగా హాజరై ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను వెల్లడిం చారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృ తిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, పోలీస్, మున్సిపల్, గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది నివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితే తదితరులు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. శకటాల ప్రదర్శనలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ, చేనేత జౌళి శాఖ, మత్స్య శాఖ, వైద్యారోగ్య శాఖ, పశుసంవర్ధక శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, అగ్నిమాపక శాఖ, ఆర్టీసీ, గృహ నిర్మాణ శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, పౌరసరఫరాల శాఖ, సర్వే అండ్ రెవెన్యూ శాఖలతో పాటు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల అభివృద్ధి పనులు, పథకాలు, సేవలను వివరించేలా రూపొందించిన శకటాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్మన్లు జిందం కళ, పుల్కం రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి జయ, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు ధర్ బాబు, కే.ఎస్.బీ. కుమారి, డీఆర్డీఓ లక్ష్మీ నారాయణ, జిల్లా ప్రణాళిక అధికారి పీబీ నివాసాచారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీ రాజం, ఏవో రాంరెడ్డి, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరులను త్యాగాలను స్మరించుకోవాలి

**ఎస్పీ మహేష్ బీ. గీతే**

ప్రజానావ, సిరిసిల్ల : దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని,వారి త్యాగాల స్ఫూర్తితో దేశ సమగ్రత, ఐక్యతతో పాటు శాంతి భద్రతలను పరిరక్షించడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే జాతీయ జెండాను ఎగురవేసి పోలీస్ అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత, చట్టబద్ధ పాలనతో పాటు ప్రజలకు స్నేహపూర్వకమైన, పారదర్శకమైన, సాంకేతికత ఆధారిత పోలీసింగ్ సేవలను అందించడమే ప్రతి పోలీస్ అధికారి పని చేయాలని అధికారులకు ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, నివాసులు, వెంకటేశ్వర్లు, సిఐ లు, ఆర్ఐ లు, ఏఓ, ఎస్ఐ లు కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

ప్రజానావ, వేములవాడ: ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. గాంధీ, అల్లూరి, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ తదితరుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది నివాస్ సారథ్యంలో వేములవాడ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ కార్యాలయం, సింగిల్ విండో సొసైటీ, మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, కమిషనర్ లోకేష్, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

### వేములవాడ దేవస్థానంలో..

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని భీమేశ్వర సదన్‌లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఉదయం 8:15 గంటలకు దేవస్థానం ఈవో ఎల్. రమాదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్పీఎఫ్ సిబ్బంది గార్డ్ ఆఫ్ ఆనర్‌తో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమని, వారి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. శ్రావణమాసం నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, ఉద్యోగులు, వేద పండితులు, అర్చకులు, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవం

ప్రజానావ, గంభీరావుపేట: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని గంభీరావుపేట మండలం గజసింగవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను శనివారం నాస్కోప్ చైర్మన్ కొండూరి రవీందర్రావు, గ్రామ సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులతో పాటు అర్హత కలిగిన ఉపాధ్యాయులతో మంచి విద్యాబోధన జరుగుతోందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల పై ప్రైవేట్ పాఠశాలల ఫీజుల భారం పడుతుందని, అన్ని వసతులతో వాటికి దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం వసతులు కల్పిస్తుందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. కంప్యూటర్ల ఏర్పాటుతో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ భాస్కర్, ప్రధానోపాధ్యాయులు రవి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రేణుక, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# హుందాతనం కోల్పోతున్న రాహుల్!

అధికారంలో ఉన్నప్పుడు ఎలాగైనా చెల్లుతుంది. కానీ ప్రతిపక్షనేతగా రాణించాలంటే ప్రజల్లో తన వ్యక్తిత్వం డా పెంచుకోవాల్సి ఉంటుంది. మాటలు, చేతలు అన్నీ హుందాగా ఉండే లా చూసుకోవాల్సి ఉంటుంది. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ ఈ మధ్య మరీ దిగజారి పోయారు. మాటల్లో హుందాతనం లేదు. చేతల్లో అంతకన్నా లేకుండా పోయింది. సర్కస్లో జోకర్‌లా, డ్రామాల్లో విదూ షకుడిలా ఆయన ప్రవర్తిస్తున్న తీరు జుగుప్స కలిగిస్తోంది. లోక్‌సభలో మాట్లాడాల్సిన సమయంలో మాట్లాడరు. మాట్లాడితే పస ఉండడం లేదు. సమస్యలపై అవగాహన ఉండడం లేదు. విషయంపై పట్టు ఉండడం లేదు. ఇవన్నీ కలగలిపి రాహుల్ గాంధీ విపక్ష నేతగా పూర్తిగా విఫలం అవుతూ వస్తున్నారు.

రాజకీయాల్లో హుందాతనం అవసరం. సమయానులంగా మంచిగా మాట్లాడేలా వ్యవహరించాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. అందులోనూ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తికి ఇవన్నీ అవసరం. ప్రతిపక్ష నేతగా సమర్థత ఉంటేనే రాణిస్తారు. అధికారంలో ఉన్నప్పుడు ఎలాగైనా చెల్లుతుంది. కానీ ప్రతిపక్షనేతగా రాణించాలంటే ప్రజల్లో తన వ్యక్తిత్వం డా పెంచుకోవాల్సి ఉంటుంది. మాటలు, చేతలు అన్నీ హుందాగా ఉండే లా చూసుకోవాల్సి ఉంటుంది. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ ఈ మధ్య మరీ దిగజారి పోయారు. మాటల్లో హుందాతనం లేదు. చేతల్లో అంతకన్నా లేకుండా పోయింది. సర్కస్లో జోకర్‌లా, డ్రామాల్లో విదూ షకుడిలా ఆయన ప్రవర్తిస్తున్న తీరు జుగుప్స కలిగిస్తోంది. లోక్‌సభలో మాట్లాడాల్సిన సమయంలో మాట్లాడరు. మాట్లాడితే పస ఉండడం లేదు. సమస్యలపై అవగాహన ఉండడం లేదు. విషయంపై పట్టు ఉండడం లేదు. ఇవన్నీ కలగలిపి రాహుల్ గాంధీ విపక్ష నేతగా పూర్తిగా విఫలం అవుతూ వస్తున్నారు. ఇటీవల వరుసగా పార్లమెంట్ సమావేశాలు దెబ్బతినడానికి ప్రధాన కారణం డా రాహుల్ అన్న విషయం మరచిపోరాదు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఆయన ఎంతగా దిగజారిపోయారో అనడానికి నిదర్శనంగా నిలిచాయి. ఆలింగనాలే ప్రధాన మంత్రి మోదీ విదేశీ దౌత్యం అంటూ... లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు..ఆయన ఆహార్యం సామాన్యులకు డా వెగటు పుట్టించేలా ఉన్నాయి. అహంకారం హద్దులు దాటి రాహుల్ నోరుజారుతున్నారనడానికి ఇంతకన్నా నిదర్శం అక్కర్లేదు. ఇది ఓ రకంగా భారత ప్రతిష్ఠను దిగజార్చేలా ఉంది. ఇలాంటి ప్రతిపక్ష నేతను గతంలో ఎప్పుడూ చూడలేదని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ నిజం. ఎందుకంటే భారత దౌత్యంపై రాహుల్ చేసినవి దిగజారుడు వ్యాఖ్యలు చూశాక ఇలాంటి ప్రతిపక్ష నేత ఉన్నందుకు దేశ ప్రజలు సిగ్గుపడాలి. ఆయన ప్రవర్తన ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. రాహుల్ వ్యాఖ్యలు విదేశాల్లో భారత్ ప్రతిష్ఠను దిగజార్చేలా ఉన్నాయి. ఎందుకంటే రాహుల్ అహంకారంతో చేసిన వ్యాఖ్యలు వ్యవహరించిన తీరు పిచ్చిగా మారుతోందనడానికి చెప్పడానికి సిగ్గుపడాల్సిన పనిలేదు. భావి భారత ప్రధాని అని కాంగ్రెస్ శ్రేణులంతా పొగడుతున్న వేళ..ఆయన భాషను, ఆహార్యాన్ని చూస్తుంటే..ఇతనూ ఒక నేతేనా అన్న సందేహం కలుగక మానదు. ఇలాంటి వారిచేతిలో భారత్ పదిలంగా ఉండగలదా అన్న భయం కలుగుతోంది. భారతదేశాన్ని నడపడానికి సుదీర్ఘ అనుభవం కావాలి. పనికిమాలిన నాటకాలు కాదు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని జోకర్లని పిలవడం, మోదీని, అమిత్ షాలను కట్టగట్టి తిట్టడం పరిధికి మించిన విషయం. రాహుల్ వాడుతోన్న భాష మూర్ఖత్వాన్ని, నిరాశను తెలిజేస్తున్నాయి. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. అలాగే విదేశాల్లో వివిధ నేతలతో మోడీ ఆలింగనాల పైనా కువ్యాఖ్యలు చేశారు. నిజానికి ఓ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తి విదేశీ నాయకులపై రాజకీయ వ్యాఖ్యలు చేసేటప్పుడు గౌరవప్రదమైన వైఖరి ప్రదర్శించాల్సి ఉంటుంది. తానొక విపక్షనేతను అన్నది మరచి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన దిగజారుడు రాజకీయాలకు పారాకాష్టగా చూడాలి. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర తరవాత ఆయన నాయకత్వం పట్ల ప్రజల్లో కొంత విశ్వసనీయతను పెంపొందించిందనడంలో సందేహం లేదు. ఆ యాత్రతో ఆయన ప్రజల మనిషిగా మారడానికి తపించారు. అయితే సార్వత్రక ఎన్నికల అనంతరం కాంగ్రెస్ను మళ్లీ ఒక కుటుంబ వ్యవస్థగా మార్చేయడంతో భారత్ జోడో యాత్ర నాటి ఆదర్శం లేకుండా పోయింది. ఇప్పుడు జన్‌జి అంటూ మాట్లాడుతున్న రాహుల్ వారికి పార్టీలో అవకాశం ఇవ్వలేక పోయారు. ప్రియాంకగాంధీని వయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నిక చేయించుకున్నారు. తల్లి సోనియాను రాజ్యసభకు పంపారు. తాను రాయబరేలి నుంచి ఎన్నికయ్యారు. ఇది కుటుంబ పార్టీ అనకుండా ఎలా ఉండగలం. వృద్ధనేతలంతా కాంగ్రెస్‌లో పాతుకు పోయారు. యువ నేతలను దరిచేరనీయకుండా చూసుకుంటున్నారు. వీరు జన్‌జీ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. తాను దక్షిణాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నానని, తన సోదరుడు ఉత్తరాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడని, తద్వారా తాము ఈ సువిశాల దేశాన్ని సమైక్యం చేస్తున్నామని ప్రియాంక చెప్పుకోవడం సిగ్గుచేటు. 2024 సార్వత్రక ఎన్నికలలో 99 సీట్లు గెలుచుకుని కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఆవిర్భవించడంతో రాహుల్ విధేయులు ఆయనను కాబోయే ప్రధానమంత్రి అని కీర్తించడం ప్రారంభించారు. కొందరు మేధావులు, పాత్రియులు డా ఆ కీర్తనకు వంతపాడుతూ వచ్చారు. రెండు సంవత్సరాల తరువాత ఇప్పుడు వెనుతిరిగి చూస్తే అంత సీన్ రాహుల్‌కు లేదని అనిపిస్తోంది. తాజాగా రాహుల్ చేష్టలు, వ్యాఖ్యలు ఆయనలో నాయకత్వ పటిమ లేదని నిరూపించాయి. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ క్రమంగా వెనుకపడిపోతోంది. కాంగ్రెస్ పతనాన్ని రాహుల్ గాంధీ నిలువరించలేక పోతున్నారు. ప్రధానమంత్రి పదవి విషయంలో నరేంద్ర మోదీతో పోలిస్తే .. రాహుల్‌లో క్రమశిక్షణ, హుందాతనం, విద్యార్హతలు, నాయకత్వ నైపుణ్యాలు ఎక్కడా కనిపించవు. సమయానులంగా ఏదో ఓ సమస్యపై మాట్లాడడం, విదేశాలకు చెక్కేయడం అలవాటు చేసుకున్నారు. అక్కడా భారత పరువు పోయేలా మాట్లాడడం డా అలవాటు చేసుకున్నారు. 'ఓటు చోరీ'పై ఇలాగే చేశారు.

రెండు సంవత్సరాల తరువాత ఇప్పుడు వెనుతిరిగి చూస్తే అంత సీన్ రాహుల్‌కు లేదని అనిపిస్తోంది. తాజాగా రాహుల్ చేష్టలు, వ్యాఖ్యలు ఆయనలో నాయకత్వ పటిమ లేదని నిరూపించాయి. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ క్రమంగా వెనుకపడిపోతోంది. కాంగ్రెస్ పతనాన్ని రాహుల్ గాంధీ నిలువరించలేక పోతున్నారు. ప్రధానమంత్రి పదవి విషయంలో నరేంద్ర మోదీతో పోలిస్తే .. రాహుల్‌లో క్రమశిక్షణ, హుందాతనం, విద్యార్హతలు, నాయకత్వ నైపుణ్యాలు ఎక్కడా కనిపించవు. సమయానులంగా ఏదో ఓ సమస్యపై మాట్లాడడం, విదేశాలకు చెక్కేయడం అలవాటు చేసుకున్నారు.

EDITORIAL

# 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో వేగంగా ముందుకు సాగుతోంది
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- ఖమ్మం జిల్లాలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై వివరించిన ఉప ముఖ్యమంత్రి





**ప్రజానావ, ఖమ్మం:** 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో వేగంగా ముందుకు సాగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని స్పష్టం చేసిన ఉప ముఖ్యమంత్రి, రైతు భరోసా పథకం ద్వారా జిల్లాలో 3,41,913 మంది రైతులకు రూ.427.97 కోట్లు, పంట రుణమాఫీ కింద 1,31,760 మంది రైతులకు రూ.912.10 కోట్లు, రైతు బీమా ద్వారా 803 మంది రైతు కుటుంబాలకు రూ.40.15 కోట్లు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. 44,568 మంది రైతుల నుంచి రూ.681.49 కోట్ల విలువైన 2,83,956.397 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేశామని, యాసంగి 2025–26లో 20,085 మంది రైతుల నుంచి 14,62,411.60 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.346.82 కోట్లను రైతుల ఖాతాల్లో నేరుగా చెల్లించినట్లు చెప్పారు. జిల్లాలోని 129 రైతు వేదికలు, 62 వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ద్వారా ప్రత్యామ్నాయ పంటలు, ప్రకృతి వ్యవసాయం, వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన సాగు పద్ధతులపై రైతులకు నిరంతరం శిక్షణ అందిస్తున్నామని వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 3,098 ఎకరాల్లో కొత్తగా ఆయిల్‌పామ్ సాగు చేపట్టేందుకు రూ.29.37 కోట్ల రాయితీ అందించామని, సూక్ష్మ నీటిపారుదల పథకం కింద 3,082 ఎకరాల్లో డ్రిప్, స్ప్రింక్లర్ వ్యవస్థలు ఏర్పాటు చేసి రూ.7.37 కోట్ల రాయితీ అందించినట్లు తెలిపారు. విద్యారంగంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. సెంట్రలైజ్డ్ మెకనైజ్డ్ కిచెన్ వ్యవస్థను రాష్ట్రవ్యాప్తంగా అన్ని గురుకుల, రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఖమ్మం జిల్లాలో బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో 66,882 మంది విద్యార్థుల నమోదు జరిగిందని తెలిపారు. ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉండగా, పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో ఐదో స్థానంలో ఉందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించేందుకు ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి రూ.200 కోట్ల వ్యయంతో మొత్తం ఐదు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని చెప్పారు. వైరా నియోజకవర్గంలోని ఏన్కూర్, సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ, పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం, మధిర నియోజకవర్గంలోని సిరిపురంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని తెలిపారు. మధిరలో నూతనంగా మంజూరైన ఇంజనీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ అనుమతులు లభించాయని, ప్రస్తుత విద్యా సంవత్సరంలో పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటివరకు రూ.326.73 కోట్ల మేర ఆదా కల్పించామని, 6.14 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు జరిగాయని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 2,49,454 కుటుంబాలకు రూ.257.22 కోట్ల సబ్సిడీతో గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఉచిత గ్యాస్ పథకం ద్వారా 2,45,213 మంది లబ్ధిదారులకు రూ.57.05 కోట్ల సబ్సిడీతో 18,69,122 గ్యాస్ సిలిండర్లు అందించినట్లు వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి విడతలో 16,243 ఇళ్లను మంజూరు చేయగా, 10,396 ఇళ్లు పూర్తయ్యాయని, ఇందుకోసం రూ.454.97 కోట్ల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. మున్నేరు వరదల నియంత్రణకు రూ.525.36 కోట్లతో రక్షణ గోడ నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## ఎఫ్‌బీవో నవీన్ మృతి కేసులో నలుగురు అరెస్టు

- విద్యుత్ ఉచ్చులు ఏర్పాటు చేసిన నిందితులపై పోలీసుల చర్యలు
- బైండింగ్ వైరు, గడ్డపలుగు, ఖాళీ సీసాలు స్వాధీనం

**ప్రజానావ, బూర్గంపాడు:** నకిరేపేట అటవీ ప్రాంతంలో అక్రమం గా ఏర్పాటు చేసిన విద్యుత్ ఉచ్చుకు గురై ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (ఎఫ్‌బీవో) బానోత్ నవీన్ మృతి చెందిన ఘటనలో నలుగురు నిందితులను బూర్గంపాడు పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను పాల్వంచ సీఐ సతీష్ శనివారం బూర్గంపాడు పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ నెల 11న రాత్రి నకిరేపేట అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను విద్యుత్ షాక్‌తో చంపేందుకు కొందరు అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేసినట్లు సమాచారం అందడంతో ఎఫ్‌బీవో బానోత్ నవీన్, డీఆర్వో అనార్కలి, ఇతర అటవీ సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి నిందితుల కోసం గాలిస్తుండగా విద్యుత్ తీగ తగిలి నవీన్ మృతి చెందారు. డీఆర్వో అనార్కలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుల కోసం గాలింపు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో లక్ష్మీ పురంలోని ఆవుల నాగిరెడ్డి ఇంట్లో ముగ్గురు వ్యక్తులు ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. పోలీసులను గమనించి పారిపోతున్న ఆవుల నాగిరెడ్డి, దాసరి నరేష్, తాటి వీరబాబును పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి అందిన సమాచారంతో నాలుగో నిందితుడు కన్నెదారి అనంతయ్యను నాగినేనిప్రోలు రెడ్డిపాలెం లోని అతని ఇంటి వద్ద అరెస్టు చేశారు. నిందితులను ఆవుల నాగిరెడ్డి (44), ట్రాక్టర్ డ్రైవర్, లక్ష్మీ పురం; దాసరి నరేష్ (35), మటన్ దుకాణం నిర్వాహకుడు, లక్ష్మీ పురం; తాటి వీరబాబు (28), కూలీ, లక్ష్మీ పురం; కన్నెదారి అనంతయ్య (58), వ్యవ సాయదారుడు, నాగినేనిప్రోలు రెడ్డిపాలెంగా పోలీసులు గుర్తించారు. వన్యప్రాణులను వేటాడేందుకు అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి జంతువులు, ప్రజలు, అటవీ సిబ్బంది ప్రాణాలకు ముప్పు కలిగించే చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరిం చారు. అరెస్టు చేసిన నలుగురు నిందితులను జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. సమావేశంలో బూర్గంపాడు ఎస్ఐ మేడా ప్రసాద్, అదనపు ఎస్ఐ నాగ బిక్షం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు

- ప్రజా పాలనలో ప్రతి అర్హ కుటుంబానికి రేషన్ కార్డు అందించడమే లక్ష్యం
- మంత్రి పొన్నం ప్రభాకర్




**ప్రజానావ, సిద్దిపేట:** ప్రజా పాలనలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట పట్టణంలోని వైశ్య కన్వెన్షన్ భవనంలో సిద్దిపేట జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కొత్తగా వివాహమైన కుటుంబాలకు రేషన్ కార్డులు పొందే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హత ఉన్న వారికి కొత్తగా 16 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, ఏడాది పొడవునా కొనసాగుతుందని చెప్పారు. రేషన్ కార్డుతో పాటు ప్రతి వ్యక్తికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం కోటి 6 లక్షల రేషన్ కార్డులు ఉండగా, 3.60 కోట్ల రేషన్ కార్డు యూనిట్లు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పాత సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రతి జిల్లాలో మంత్రుల ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోందన్నారు. ఆగస్టు 15 నుంచి కొత్త పెన్షన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని, వికలాంగులు, వితంతువులు తదితర అర్హులకు రాష్ట్రవ్యాప్తంగా 2.5 లక్షల కొత్త పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. ఇల్లు లేని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, నియోజకవర్గంలో మొదటి దశలో 3,500, రెండో దశలో 2,000 ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 70 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించామని, తాజాగా ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేశామని, మరిన్ని ఉద్యోగ నోటిఫికేషన్లు త్వరలో వెలువడనున్నాయని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మహిళలను ఆర్టీసీ బస్సుల యజమానులు గా చేయడంతో పాటు పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ రంగాల్లో అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామని, నాణ్యమైన, సౌకర్యవంతమైన చీరలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. మంచి వర్షాలు కురిసి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుతూ కొండగట్టు చుట్టూ గిరిప్రదక్షిణ చేశామని, బోనాల ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో నక్షత్ర మాల సమర్పించి వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రార్థించినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ తదితర ఆరు గ్యారంటీ పథకాలతో పాటు ఇందిరమ్మ చీరలు, రేషన్ కార్డుల పంపిణీ చేపడుతోందని తెలిపారు. 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైందన్నారు. పారదర్శకత కోసం స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్, జిల్లా లైబ్రరీ చైర్మన్ ధరిపల్లి చంద్రం, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య, ఆర్డీవోలు, ఆర్టీపీ మెంబర్ సూర్యవర్మ, మార్కెట్ కమిటీ, ఆత్మ కమిటీ చైర్మన్లు, వివిధ గ్రామాల సర్పంచులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

- 1.05 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు
- క్యూఆర్ కోడ్‌తో పటిష్ట భద్రత
- ప్రతి కుటుంబానికి 6 కిలోల బియ్యం
- అర్హుల నుంచి నిరంతరం దరఖాస్తుల స్వీకరణ
- విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ప్రజానావ, నల్లగొండ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో ప్రారంభించారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డు లబ్ధిదారుల గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రతి కుటుంబానికి 6 కిలోల బియ్యం పొందే సౌకర్యంతో పాటు క్యూఆర్ కోడ్ ద్వారా కార్డుకు పటిష్ట భద్రత కల్పించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1.05 కోట్ల కుటుంబాలకు సుమారు రూ.1.87 కోట్ల స్మార్ట్ రేషన్ కార్డులను అందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, తద్వారా సుమారు 3.43 కోట్ల మంది ప్రయోజనం పొందనున్నారని చెప్పారు. పుట్టిన పిల్లల నమోదు, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం అర్హులు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వివరించారు. స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా సంక్షేమ పథకాల ప్రయోజనాలు, 6 కిలోల బియ్యం సరఫరా, క్యూఆర్ కోడ్ ద్వారా రేషన్ వివరాల పరిశీలనతో పాటు ఆరోగ్య పథకాలు, విద్యా ఫీజు రాయితీలు తదితర ప్రయోజనాలు పొందవచ్చన్నారు. ఒంటరి మహిళలు, డయాలసిస్‌తో ఇబ్బందులు పడుతున్న వారు, ఇతర అర్హులు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడంలో జనగామ జిల్లా ముందంజలో ఉండేలా కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్‌ను ప్రభుత్వ విప్ అభినందించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం సంతోషకరమన్నారు. ఆధార్ కార్డు తరహాలో స్మార్ట్ రేషన్ కార్డు కూడా రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీ–సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. మీ–సేవా కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించి వారి మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోం, జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి, డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు సభ్యులు లక్ష్మీనారాయణ నాయక్, జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీఓలు గోపిరామ్, కిరణ్ ప్రకాష్, డీసీఎస్ఓ సురేష్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా సూర్యాపేట అభివృద్ధి

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**ప్రజానావ, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లాను రాజకీయాలకు అతీతంగా సర్వతోముఖంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నూతన పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో 5.68 కోట్ల మహిళా ప్రయాణాలు జరిగి రూ.343.87 కోట్ల ప్రయోజనం కలిగిందని, రూ.500కే గ్యాస్ పథకం కింద 5.52 లక్షలకుపైగా సిలిండర్లకు రూ.15.26 కోట్ల సబ్సిడీ అందించామని తెలిపారు. గృహజ్యోతి ద్వారా 1.91 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తూ రూ.42.49 కోట్ల సబ్సిడీ ఇచ్చామన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు 12,868 ఇళ్లు కేటాయించి 7,928 మంజూరు చేశామని, ఇప్పటివరకు రూ.167 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. 3.72 లక్షలకు పైగా ఆహార భద్రత కార్డుదారులకు సన్నబియ్యం అందిస్తున్నామని, 3.71 లక్షలకుపైగా స్మార్ట్ రేషన్ కార్డులు జిల్లాకు వచ్చాయని తెలిపారు. 2025–26 యాసంగిలో 3.77 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ.901 కోట్లకు కొనుగోలు చేశామని, సన్నధాన్యానికి రూ.118.41 కోట్ల బోనస్ చెల్లించామన్నారు. 2026–27 వానాకాలంలో 2.90 లక్షలకుపైగా రైతులకు రూ.364 కోట్లకు పైగా రైతు భరోసా అందించామని తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టులు, కాలువల ఆధునీకరణ పనులు కొనసాగుతున్నాయని, మహిళా సంఘాలకు రూ.8.28 కోట్లతో 23 బస్సులు అందించామని చెప్పారు. హుజూర్‌నగర్, కోదాడ, తుంగతుర్తిలో రూ.600 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలు, కోదాడలో నవోదయ విద్యాలయం, హుజూర్‌నగర్‌లో వ్యవసాయ కళాశాల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వైద్య రంగంలో 65 వేలకుపైగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని చెప్పారు. గ్రామీణాభివృద్ధిలో 33.78 లక్షల పనిదినాలు కల్పించి రూ.102 కోట్లకుపైగా ఖర్చు చేశామని, వివిధ మౌలిక వసతుల పనులకు రూ.708.61 కోట్ల విలువైన పనులు మంజూరయ్యాయని తెలిపారు. జిల్లాలో పరిశ్రమల ద్వారా సుమారు 7,805 మందికి ఉపాధి లభించిందన్నారు. వనమహోత్సవంలో 15.47 లక్షల మొక్కలు నాటామని, మహిళలు, పిల్లల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 2047 నాటికి తెలంగాణను సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌తో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య సమరయోధులను మంత్రి, కలెక్టర్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, ఎస్పీ కే.నరసింహా, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వనపర్తి వద్దు.. నాగర్‌కర్నూల్ ముద్దు

- 61వ రోజుకు చేరిన 'తల్పునూర్' వాసుల రిలే నిరాహార దీక్ష
- స్వాతంత్ర్య దినోత్సవం నాడూ కొనసాగిన నిరసన

**ప్రజానావ, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో :** దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు మిన్నంటిన వేళ.. తమ న్యాయమైన హక్కుల సాధన కోసం ఆ గ్రామ ప్రజలు మాత్రం నిరసన బాటలోనే పయనించారు. తమ గ్రామాన్ని వనపర్తి జిల్లా నుంచి తొలగించి, నాగర్‌కర్నూల్ జిల్లాలో కలపాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో తల్పునూర్ గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారానికి 61వ రోజుకు చేరుకుంది. స్వాతంత్ర్య దినోత్సవం రోజూ కూడా వీరు దీక్షా శిబిరంలోనే నిరసన తెలియజేశారు. తల్పునూర్ గ్రామం నుంచి వనపర్తి 30 కి.మీ. దూరంలో ఉంది, నాగర్‌కర్నూల్ కేవలం 14–15 కి.మీ. దూరంలోనే ఉందన్నారు. అన్ని అవసరాలకు చేరువలో ఉన్న నాగర్‌కర్నూల్‌పైనే ఆధారపడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. గతంలో తమ గ్రామం నాగర్‌కర్నూల్ పరిధిలోనే ఉండేదని, పాలనా సౌలభ్యం కోసం తిరిగి తమ గ్రామాన్ని నాగర్‌కర్నూల్ జిల్లాలోనే విలీనం చేయాలని వనపర్తి జిల్లా వద్దు.. నాగర్‌కర్నూల్ ముద్దు అంటూ డిమాండ్ చేస్తున్నారు. గత రెండు నెలలుగా నిరసనలు తెలుపుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చర్చలు జరిపి, తమ డిమాండ్‌ను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# తల్పునూరు పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

- స్కూల్ విజేతలకు, ప్రతిభావంతులకు నగదు బహుమతుల ప్రధానం
- హాజరైన ఐఐటీ, ప్రముఖ సంస్థల పూర్వ విద్యార్థులు



**ప్రజానావ, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో :** వనపర్తి జిల్లా, రేవల్లి మండలం, తల్పునూరు గ్రామంలోని చైతన్య యువజన సంఘం అధ్యక్షులు టీ భాస్కర్ ఆర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్కూల్ హెచ్‌ఎం అలివేలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల పూర్వ విద్యార్థులు డాక్టర్ జి. ఇంద్రా రెడ్డి, క్వాల్కమ్ సీనియర్ డైరెక్టర్ మహేశ్వర్ సింగ్, మైక్రోసాఫ్ట్ సీనియర్ డైరెక్టర్ లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా 10వ తరగతిలో విజేతలుగా ఎం. భరత్ కుమార్, కే. పావని, చందనలకు పాత్రికేయులు టి. శేఖర్ మొదటి బహుమతి రూ. 5వేలు, ద్వితీయ బహుమతి రూ. 3వేలు, తృతీయ బహుమతి రూ. 2వేల నగదు బహుమతులు అందజేశారు. అలాగే మాజీ ఐఈఎస్ జి. నవీన్ రెడ్డి తరఫున ప్రతిభావంతులైన విద్యార్థులకు, క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందించారు. ఈ వేడుకల్లో సర్పంచ్ జి. పావని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎస్‌డి. ఆలియా, నాయకులు జి. కురుమయ్య, కల్మూరి కిరణ్, మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబురాలు

- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన బీసీ సంక్షేమ, అభివృద్ధి సలహాదారు వీ హనుమంతరావు
- ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు



**ప్రజానావ, కామారెడ్డి:** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ, అభివృద్ధి సలహాదారు వి. హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో సాధించిన ప్రగతిని వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించిన ఆయన, వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అనంతరం వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక, అటవీ, విద్య, వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమం, మిషన్ భగీరథ, నీటిపారుదల, సమగ్ర శిక్ష అభియాన్ తదితర శాఖలు ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శన స్టాళ్లను సందర్శించి పరిశీలించారు. స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. వేడుకల్లో వివిధ పాఠశాలల చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించే గేయాలకు చిన్నారు లు చేసిన నృత్యాలు, అభినయం ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నా యి. చిన్నారుల ప్రతిభను ముఖ్య అతిథి వి. హనుమంతరావుతో పాటు ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు అభినందించారు. కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి, డీఆర్వో పాండు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

- ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు
- 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం





**ప్రజానావ, పెద్దపల్లి :** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో ప్రజల సంక్షేమం, జిల్లాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ప్రస్తుతం సుమారు 200 బిలియన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల మంది అర్హులకు కొత్త సామాజిక భద్రతా పింఛన్లు అందించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాలో 30,909 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి 88,357 మందికి ప్రయోజనం కల్పించామని, చేయూత పింఛన్ల కింద 90,540 మందికి రూ.40.70 కోట్లు అందిస్తున్నామని చెప్పారు. మహాలక్ష్మి పథకం ద్వారా 1.19 లక్షల మంది లబ్ధిదారులకు రూ.500కే 4.74 లక్షల సిలిండర్లు అందించి రూ.14.03 కోట్ల సబ్సిడీ ఇచ్చామని తెలిపారు. గృహజ్యోతి ద్వారా 1,40,116 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తూ రూ.141.64 కోట్ల సబ్సిడీ అందించామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 5,982 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.135 కోట్లు జమ చేశామని, మరో 5,250 ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. రైతు భరోసా కింద 1,53,582 మంది రైతులకు రూ.161.38 కోట్లు, పీఎం కిసాన్ 23వ విడతలో 65,757 కుటుంబాలకు రూ.13.15 కోట్లు అందించామని చెప్పారు. వ్యవసాయానికి 75,257 కనెక్షన్ల ద్వారా 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ధాన్యం కొనుగోళ్లతో రైతులకు మద్దతు కల్పిస్తున్నామని వివరించారు. విద్యారంగంలో అమ్మ ఆదర్శ పాఠశాలలకు రూ.22 కోట్లు, భవిత కేంద్రాలు, కస్తూర్బా విద్యాలయాలు, ప్రీ ప్రైమరీ విద్య అభివృద్ధికి నిధులు వినియోగించామని తెలిపారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.142.76 కోట్లు, స్త్రీనిధి ద్వారా రూ.12.80 కోట్ల రుణాలు అందించామని చెప్పారు. ఉపాధి హామీ ద్వారా 48,530 కుటుంబాలకు 14.72 లక్షల పనిదినాలు కల్పించి రూ.56.95 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా 48,188 మందికి శస్త్రచికిత్సలు నిర్వహించి రూ.120.56 కోట్ల మేర లబ్ధి చేకూర్చామని తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని 100 పడకలకు విస్తరించడం, మంథనిలో 50 పడకల ఆసుపత్రి, రామగుండంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల తదితర పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. రహదారులు, వంతెనలు, తాగునీరు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు కేటాయించామని వివరించారు. పెద్దపల్లి ప్రజల చిరకాల స్వప్నమైన ఆర్టీసీ బస్ డిపో నిర్మాణానికి రూ.8.40 కోట్లు మంజూరై పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. నాలుగు వరుసల సెంట్రల్ లైటింగ్ బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ.82 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. పారిశ్రామిక రంగంలో టీజీఐపాస్ ద్వారా 31 యూనిట్లకు అనుమతులు ఇచ్చి 346 ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమం చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కృషితో కోకాకోలా సంస్థ రూ.700 కోట్లకు పైగా పెట్టుబడితో జిల్లాకు వస్తోందన్నారు. వేడుకల్లో జాతీయ స్థాయి సంగీత నాటక అవార్డు గ్రహీత దురిశెట్టి రామయ్యను సన్మానించారు. వరదల్లో ప్రజలను రక్షించిన అంతం శేఖర్, ఆకుల అరవింద్‌లను అభినందించారు. ఉత్తమ సేవా, సేవా పతకాలు అందుకున్న 12 మంది పోలీసు సిబ్బందిని సత్కరించారు. విద్యార్థుల దేశభక్తి సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకోగా, వివిధ శాఖలకు చెందిన 244 మంది ఉత్తమ సేవలందించిన ఉద్యోగులను ప్రభుత్వ విప్ ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు, డీసీపీ, ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డులు

వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా పంపిణీ

**ప్రజానావ, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టింది. వనపర్తి జిల్లా కలెక్టరేట్ వేదికగా ప్రారంభమైన ఈ కార్యక్రమంలో భాగంగా రేవల్లి, ఏదుల మండలాల్లో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హాజరై కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వాడల పర్వతాలు, రేవల్లి మండల అధ్యక్షుడు యండి సుల్తాన్ అలీ, ఏదుల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పందెం సుఖేందర్ రెడ్డి, సర్పంచులు టప్ప రాజయ్య, లోడే అంజలమ్మ, పాంపురం రేణుక, పరశురామ్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే బీసీ సెల్ అధ్యక్షుడు ఎద్దుల కురుమయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కూర చందు, ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడు జానకిరామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో భారీ చోరీ.. కేసు ఛేదన

- వారం రోజుల్లోనే నిందితుడి అరెస్ట్.. 16 తులాల బంగారం, రూ.50 వేల నగదు స్వాధీనం
- సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో కేసును ఛేదించిన దేవునిపల్లి పోలీసులు
- అప్పుల బాధతో చోరీకి పాల్పడిన నిందితుడు వడ్ల శ్రీనివాస్ అరెస్ట్




**ప్రజానావ, కామారెడ్డి:** కామారెడ్డి జిల్లా దేవునిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో తాళం వేసిన ఇంటిలో జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు వారం రోజుల్లోనే ఛేదించారు. దేవునిపల్లికి చెందిన వడ్ల శ్రీనివాస్ (40)ను అరెస్ట్ చేసి, అతడి వద్ద నుంచి చోరీకి గురైన 16 తులాల బంగారు ఆభరణాలు, రూ.50 వేల నగదు, సెల్‌ఫోన్ తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. దేవునిపల్లి విద్యుత్‌నగర్ కాలనీకి చెందిన మామిండ్ల లావణ్య ఈ నెల 7న ఉదయం 8.30 గంటలకు ఇంటికి తాళం వేసి తన తల్లి ఇంటికి వెళ్లారు. మరుసటి రోజు ఉదయం ఇంటికి తిరిగి వచ్చేసరికి తలుపు గొళ్లెం పగులగొట్టి ఉండటాన్ని గుర్తించారు. ఇంట్లోకి వెళ్లి చూడగా వస్తువులు చిందరవందరగా ఉండటంతో పాటు బీరువా తాళం కూడా పగులగొట్టి కనిపించింది. పరిశీలించగా సుమారు 16 తులాల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి వస్తువులు, రూ.90 వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ ఆధ్వర్యంలో కామారెడ్డి రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రామన్, దేవునిపల్లి ఎస్ఐ రంజిత్, సీసీఎస్ ఎస్ఐ మహేష్ ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిందితుడి కదలికలను పోలీసులు గుర్తించారు. శనివారం మధురనగర్ ప్రాంతంలో దేవునిపల్లి పోలీసులు గస్తీ నిర్వహిస్తున్న సమయంలో పోలీసు వాహనాన్ని చూసిన నిందితుడు పారిపోవడానికి ప్రయత్నించగా అతడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అప్పులు, ఆర్థిక ఇబ్బందు ల కారణంగా సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో చోరీకి పాల్పడినట్లు నిందితుడు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 7న తాళం వేసి ఉన్న ఇంటిని గుర్తించిన నిందితుడు అదే రోజు రాత్రి పాత ఇంటి వద్ద ఉన్న ఇనుప రాడ్‌ను తీసుకెళ్లి, ఇంటి పక్కనున్న ఖాళీ స్థలం నుంచి ప్రహరీ గోడ ఎక్కి ఇంట్లోకి ప్రవేశించినట్లు విచారణలో వెల్లడైంది. అనంతరం బెడ్‌రూమ్‌లోని బీరువా తాళాన్ని ఇనుప రాడ్‌తో పగులగొట్టి బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, రూ.90 వేల నగదును అపహరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి నుంచి బంగారు నల్లపూసల తాడు, రెండు బంగారు గొలుసులు, ఏడు బంగారు ఉంగరాలు, ఒక జత కమ్మల బుట్టలు, మూడు జతల కమ్మలు, రెండు బంగారు బిస్కెట్లు, నాలుగు చిన్న బంగారు బిస్కెట్ ముక్కలు, ఒక సెల్‌ఫోన్, రూ.50 వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చోరీ కేసును వారం రోజుల్లోనే ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేయడంతో పాటు చోరీకి గురైన బంగారు ఆభరణాలు, నగదు తదితర వస్తువులను స్వాధీనం చేసుకోవడంలో సమర్థవంతంగా పనిచేసిన డీఎస్పీ మధుసూదన్, రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రామన్, దేవునిపల్లి ఎస్ఐ రంజిత్, సీసీఎస్ ఎస్ఐ మహేష్‌తో పాటు సిబ్బంది రాజేందర్, రవి, శ్రీనివాస్, లక్ష్మీ కాంత్, దేవునిపల్లి సిబ్బంది రవికిరణ్, రవిలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# సమన్వయంతోనే సంక్షేమం.. అభివృద్ధి ఫలాలు

- అధికారులు అంకితభావంతో పనిచేస్తే జిల్లా మరింత అభివృద్ధి
- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ
- కనుల పండువగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ప్రజానావ, ఆదిలాబాద్:** ఆదిలాబాద్ పట్టణంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, కనుల పండువగా నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. వేడుకలకు హాజరైన ప్రభుత్వ సలహాదారుకు జిల్లా అధికారులు పూల మొక్క అందించి ఘన స్వాగతం పలికారు. జాతీయ గీతం, రాష్ట్ర గీతాలాపన అనంతరం కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతోందన్నారు. జిల్లా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్ల ఆదిలాబాద్ జిల్లా వివిధ రంగాల్లో ముందంజలో నిలుస్తోందని ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో మరింత అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గేయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్, ఎస్పీలు కలిసి విధి నిర్వహణలో విశిష్ట ప్రతిభ కనబరిచిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. అవార్డులు బాధ్యతను మరింత పెంచుతాయని, ప్రజాసేవలో ఇదే నిబద్ధతను కొనసాగించాలని ఆకాంక్షించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రశంసాపత్రాలతో సత్కరించి అభినందించారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు, అభివృద్ధి ప్రదర్శన స్టాళ్లను సందర్శించి వాటిని పరిశీలించారు. పోలీస్ శాఖ నిర్వహించిన ఆకర్షణీయ పరేడ్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, ఏఎస్పీలు మౌనిక, రుత్విక్ సాయి కోటే, డీఎఫ్‌వో చిన్న విశ్వనాథ్ భూసా రెడ్డి, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# కంటైనర్ ముందే మువ్వన్నెల జెండా

- దేశభక్తి ఘనం, సౌకర్యాల్లో శూన్యం
- అక్కడే జాతీయ జెండా ఆవిష్కరణ

**ప్రజానావ, ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో :** స్వాతంత్ర్య వేడుకల వేళ ఆ గ్రామంలో దేశభక్తి ఘనంగానే చాటారు.. కానీ, ఆ దృశ్యం చూసిన ప్రతి ఒక్కరి హృదయం ద్రవించిపోయింది. మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం పల్లెమోని కాలనీ 2017లో నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడింది. నాటి నుంచి నేటి వరకు సొంత భవనం లేక అద్దె ఇంట్లోనే పాలన సాగించగా, అది కూడా శిథిలావస్థకు చేరింది. దీంతో వేరే దారి లేక సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ తన సొంత పొలంలో ఓ చిన్న 'రెడీమేడ్ కంటైనర్' ఏర్పాటు చేసి అక్కడి నుంచే గ్రామాభివృద్ధి పనులు చూస్తున్నారు. శనివారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఆ కంటైనర్ ముందే జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఏళ్లు గడుస్తున్నా తమ గ్రామానికి భవనం లేకపోవడంపై గ్రామస్తులు తీవ్ర వేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి పల్లెమోని కాలనీ పంచాయతీ భవనానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని సర్పంచ్, గ్రామస్థులు కోరుతున్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో 30 కిలో మీటర్ల పరుగు



**ప్రజానావ, పెద్దపల్లి :** ప్రతి ఒక్కరికి భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని స్ఫూర్తి నిచ్చేలా ఓ కానిస్టేబుల్ 30 కి.మీ పరుగు నిర్వహించాడు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ అలీం కరీంనగర్ టవర్ సర్కిల్ నుండి పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయం వరకు 30 కి .మీ పరుగు చేసాడు. ఈ సందర్భంగా అలీం మాట్లాడుతూ స్వేచ్ఛ, ఈ ఎందరో మహనీయులు ప్రాణాలను త్యాగం చేయడం వల్ల లభించిన స్వాతంత్ర్యం, వారి త్యాగాల స్ఫూర్తి ఇప్పటికీ ప్రతి భారతీయుడి హృదయంలో సజీవంగానే ఉందని చూపించేందుకు పరుగు చేసానని అన్నారు. గతంలో భారత ఆర్మీలో దేశానికి సేవ చేసి ప్రస్తుతం తెలంగాణ పోలీస్ లో ప్రజలకు సేవ చేస్తున్నానని, సుమారు 150 కోట్ల మంది భారతీయుల హృదయాల్లో దేశభక్తి అనే స్ఫూర్తి ఇంకా సజీవంగానే ఉందని నా వంతుగా తెలియజేయాలనే ఒక చిన్న ప్రయత్నం అని అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన మహనీయులను ఎప్పటికీ మరవవద్దని, వారిని ఆదర్శంగా తీసుకుని ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఆ మహనీయుల ఆశీస్సులతో జై హింద్! వందే మాతరం! నినాదాలతో తాను పరుగు ప్రారంభించినట్లు తెలిపారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ప్రజానావ, వరంగల్ :** వరంగల్ డీఐజీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో జోన్–4 డీఐజీ ఎన్. శ్వేత, ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు బాలస్వామి, సురేష్ కుమార్, హనుమకొండ, క్రైమ్, ట్రాఫిక్ ఏసీపీలు నర్సింగరావు, సదయ్య, సత్యనారాయణ, ఆర్ఐ సతీష్‌తో పాటు కార్యాలయ సూపరింటెండెంట్లు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# మిషిగన్‌లో కాల్పుల కలకలం

- ఆరుగురు మృతి
- మృతుల్లో టీనేజర్, నలుగురు పెద్దలు
- అడవుల్లో నిందితుడి మృతదేహం గుర్తింపు

**న్యూయార్క్:** అమెరికాలోని మిషిగన్ రాష్ట్రంలో జరిగిన వరుస కాల్పులు తీవ్ర కలకలం రేపాయి. ఈ ఘటనల్లో ఓ టీనేజర్ బాలుడు, నలుగురు పెద్దలు సహా ఐదుగురు బాధితులు మరణించగా.. కాల్పులకు పాల్పడినట్లు అనుమానిస్తున్న వ్యక్తి కూడా మృతిచెందాడు. మరో 13 ఏళ్ల బాలిక తీవ్రంగా గాయపడి ప్రస్తుతం స్థిరమైన పరిస్థితిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. డెట్రాయిట్‌కు సుమారు 270 కిలోమీటర్ల వాయువ్యంగా ఉన్న ఓ ఇంట్లో శుక్రవారం ఉదయం కాల్పులు జరిగినట్లు పోలీసులకు సమాచారం అందింది. అక్కడ 16 ఏళ్ల బాలుడు, 45 ఏళ్ల వ్యక్తి, 40 ఏళ్ల మహిళ మృతదేహాలను గుర్తించారు. 13 ఏళ్ల బాలిక తీవ్ర గాయాలతో కనిపించింది. కాల్పుల అనంతరం నిందితుడిగా భావిస్తున్న చాడ్ హిక్‌మన్ (39) అక్కడి నుంచి పారిపోయాడు. పోలీసులు భారీగా గాలింపు చేపట్టారు. మరో ఇంట్లో 53 ఏళ్ల వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారు. అనంతరం అడవుల్లో 29 ఏళ్ల మహిళ మృతదేహంతోపాటు హిక్‌మన్ మృతదేహాన్ని గుర్తించారు. బాధితులందరూ తుపాకీ కాల్పుల కారణంగానే మరణించినట్లు పోలీసులు తెలిపారు.

### గతంలోనూ కేసు

హిక్‌మన్ 2024లో నాలుగో డిగ్రీ బాలలపై దుర్వినియోగానికి సంబంధించిన నేరంలో దోషిగా తేలినట్లు కోర్టు రికార్డులు వెల్లడిస్తున్నాయి. అతడికి ఏడాది జైలు శిక్ష పడింది. అదే కేసులో తీవ్రమైన దాడి, లైంగిక నేరాలకు సంబంధించిన కొన్ని అభియోగాలను కోర్టు కొట్టివేసింది. ఈ ఘటనపై మిషిగన్ గవర్నర్ గ్రెట్చెన్ విట్మర్ ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులు, వారి కుటుంబాలు, మిస్కీ కౌంటీ ప్రజల పట్ల సానుభూతి తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

# ప్రపంచవ్యాప్తంగా మువ్వన్నెల జెండా రెపరెపలు

- ఘనంగా భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- ఫిజీ నుంచి శాన్‌ఫ్రాన్సిస్కో వరకు 'సూర్యపథ్ తిరంగా'
- సాంస్కృతిక కార్యక్రమాలు, జెండా ఆవిష్కరణలతో సందడి





**వాషింగ్టన్/బీజింగ్:** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. పసిఫిక్ దీవుల నుంచి తూర్పు ఆసియా, యూరప్, గల్ఫ్, అమెరికా వరకు భారతీయులు కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. భారత రాయబార కార్యాలయాలు, ప్రవాస భారతీయ సంఘాల ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకావిష్కరణ, జాతీయ గీతం, 'వందేమాతరం' ఆలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా జరిగిన వేడుకల్లో 'సూర్యపథ్ తిరంగా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాలమాన మండలాల ప్రకారం సూర్యోదయంతో పాటు వరుసగా భారత రాయబార కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఫిజీలో ప్రారంభమైన ఈ కార్యక్రమం శాన్‌ఫ్రాన్సిస్కోలో ముగిసేలా నిర్వహించారు. 'హర్ ఘర్ తిరంగా' ప్రచారంలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం.. ఒక సూర్యోదయం నుంచి మరో సూర్యోదయం వరకు నిరంతర వేడుకగా సాగింది.

### వెల్లింగ్టన్‌లో 500 మందికి పైగా..

న్యూజిలాండ్ రాజధాని వెల్లింగ్టన్‌లో 500 మందికిపైగా ప్రవాస భారతీయులు, స్థానికులు వేడుకల్లో పాల్గొన్నారు. హైకమిషనర్ మువాన్‌పుయి సాయావి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్రపతి ప్రసంగాన్ని చదివి వినిపించారు. అనంతరం 'వందేమాతరం', జాతీయ గీతాన్ని ఆలపించారు. సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు వివిధ పోటీల విజేతలను సత్కరించారు.

### టోక్యోలో దేశభక్తి గీతాలు

జపాన్ రాజధాని టోక్యోలో భారతీయ సమాజం, పాఠశాల విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. భారత స్వాతంత్ర్య దినోత్సవంపై జపాన్ మీడియా ప్రత్యేక కథనాలు ప్రచురించినట్లు భారత మిషన్ తెలిపింది.

### బీజింగ్‌లో వర్షంలోనూ వేడుకలు

చైనాలోని బీజింగ్‌లో భారత రాయబారి విక్రమ్ దొరైస్వామి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భారతీయులు, 'భారత్ మిత్రులు' వేడుకలకు హాజరయ్యారు. 'హర్ ఘర్ తిరంగా'లో భాగంగా జాతీయ జెండాను ఎగురవేసి సెల్ఫీలు తీసుకుని వేడుకలను పంచుకోవాలని రాయబార కార్యాలయం పిలుపునిచ్చింది.

### మాస్కోలో గాంధీ విగ్రహానికి నివాళి

రష్యా రాజధాని మాస్కోలో మహాత్మా గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించడంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం 'వందేమాతరం'ను సామూహికంగా ఆలపించారు. భారతీయ సమాజంతోపాటు రష్యాలోని 'భారత్ మిత్రులు', రాయబార కార్యాలయ అధికారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు భారతీయ సమాజం బైక్ ర్యాలీ నిర్వహించింది.

### బెర్లిన్‌లో సంగీత విభావరి

జర్మనీ రాజధాని బెర్లిన్‌లో రవీంద్ర సంగీత్, భారతీయ శాస్త్రీయ సంగీతం, సమకాలీన సంగీతంతో ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు. 'వైష్ణవ జనతో' ప్రదర్శనతోపాటు జర్మన్ జాజ్ బృందం కూడా కార్యక్రమంలో పాల్గొంది.

### గల్ఫ్ దేశాల్లో ఘనంగా

అబుదాబిలో భారతీయ సమాజం పెద్దఎత్తున పాల్గొని 'గర్వం, ఐక్యత, బిలియన్ కలల స్ఫూర్తి'తో వేడుకలు నిర్వహించింది. భారత స్వాతంత్ర్య స్ఫూర్తి, అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంపై పెయింటింగ్ పోటీ నిర్వహించారు. రియాద్‌లో అర్ధ శాస్త్రీయ నృత్యం, విద్యార్థుల బృంద గానం, దేశభక్తి కవిత్వం, దండి ఉప్పు సత్యాగ్రహాన్ని గుర్తుచేసే నృత్య ప్రదర్శన నిర్వహించారు. 'వందేమాతరం' 150 ఏళ్ల వేడుకలను కూడా ఈ సందర్భంగా గుర్తుచేశారు. 'భారత్ కో జానియే' క్విజ్‌లో ప్రతిభ చూపిన వారికి ధ్రువపత్రాలు అందజేశారు.

### జెనీవాలో 500 మందికి పైగా హాజరు

ఐక్యరాజ్యసమితిలోని భారత మిషన్ వద్ద జెనీవాలో 500 మందికిపైగా ప్రవాస భారతీయులు, 'భారత్ మిత్రులు' వేడుకల్లో పాల్గొన్నారు. అమెరికాలోని పలు రాష్ట్రాల్లో స్థానిక ప్రభుత్వాలు భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గుర్తిస్తూ ప్రత్యేక ప్రకటనలు చేశాయి. న్యూజెర్సీలోని బెర్గెన్ కౌంటీలో యువత, చిన్నారులతో సహా భారతీయ సమాజం వేడుకలు నిర్వహించింది.

### మిత్ర దేశాల శుభాకాంక్షలు

భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, ఇరాన్, ఆస్ట్రేలియా, మాల్దీవులు, ఇజ్రాయెల్, సింగపూర్, నేపాల్, భూటాన్ తదితర దేశాల నేతలు శుభాకాంక్షలు తెలిపారు. భారత్‌తో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీకి శుభాకాంక్షలు చెబుతూ భారత్–రష్యా వ్యూహాత్మక భాగస్వామ్యం బలపడుతుందని ఆకాంక్షించారు.

### 'బంధం మరింత బలోపేతం కావాలి'

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఇరు దేశాల సంబంధాలు మరింత బలపడుతున్నాయని పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్.. స్వాతంత్ర్యం సాధించిన ఎనిమిది దశాబ్దాల్లో భారత్ ఎంతో పురోగతి సాధించిందని ప్రశంసించారు. మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు, ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్, సింగపూర్ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, నేపాల్ ప్రధాని బాలేంద్ర షా, భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గే కూడా భారత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరిగిన వేడుకల్లో త్రివర్ణ పతాకం, దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామూహిక వేడుకలతో భారతీయత ఉట్టిపడింది. ప్రవాస భారతీయులతోపాటు ఆయా దేశాల ప్రజలు కూడా ఉత్సాహంగా పాల్గొని భారత్‌తో తమ స్నేహబంధాన్ని చాటుకున్నారు.

# నియామక పరీక్షల అక్రమాలపై విద్యార్థుల సమరం

- హేమంత్ సోరెన్ రాజీనామాకు డిమాండ్
- 20న సీఎం నివాసం ముట్టడికి పిలుపు.. సీబీఐ దర్యాప్తునకు డిమాండ్
- 24 జిల్లాల్లో సీఎం, రాహుల్ దిష్టిబొమ్మల దహనం



**రాంచీ:** జార్ఖండ్‌లో నియామక పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ ఆందోళన చేస్తున్న విద్యార్థులు అధికార జేఎంఎం–కాంగ్రెస్ కూటమిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యలపై ప్రభుత్వం రాజకీయాలు చేస్తోందని ఆరోపిస్తూ సీఎం హేమంత్ సోరెన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 20న రాంచీలోని సీఎం నివాసాన్ని ముట్టడించనున్నట్లు ప్రకటించారు. ఆదివారం రాష్ట్రంలోని 24 జిల్లాల్లో సీఎం సోరెన్, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మలను దహనం చేస్తామని తెలిపారు. జేపీఎస్సీ–జేఎస్ఎస్సీ రిఫార్మ్స్ మంచ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆందోళన 22వ రోజుకు చేరింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియం నుంచి అల్బర్ట్ ఎక్కా చౌక్ వరకు విద్యార్థులు 'తిరంగా యాత్ర' నిర్వహించారు. వేలాది మంది ఉద్యోగార్థులు పాల్గొని 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' నినాదాలు చేశారు.

### సీబీఐ దర్యాప్తునకు డిమాండ్

జేఎస్ఎస్సీ–సీజీఎల్ పరీక్షతోపాటు అనుమానాస్పదంగా ఉన్న కొన్ని జేపీఎస్సీ పరీక్షలను రద్దు చేసి.. అక్రమాలపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. లేదంటే జార్ఖండ్‌కు చెందిన వారు కాని రిటైర్డ్ న్యాయమూర్తులతో కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపించాలని కోరారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న పరీక్షలను రద్దు చేసి, స్వతంత్ర దర్యాప్తు పూర్తయ్యే వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు. తమ సమస్యలకు రాహుల్ గాంధీ మద్దతు ప్రకటించినప్పటికీ.. స్పష్టమైన చర్యలు తీసుకోలేదని నిరసనకారులు ఆరోపించారు. సీఎం స్పందించకపోతే జేఎంఎం ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ సీఎం, బీజేపీ ఎమ్మెల్యే చంపై సోరెన్ కూడా హేమంత్ ప్రభుత్వం 'నియంతృత్వంగా' వ్యవహరిస్తోందని విమర్శించారు. పరీక్షల అక్రమాలపై సీబీఐ దర్యాప్తునకు ఎందుకు వెనుకాడుతున్నారని ప్రశ్నించారు.

### పారదర్శకతకు చర్యలు

మరోవైపు నియామక పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని సీఎం హేమంత్ సోరెన్ తెలిపారు. పరీక్షలపై తలెత్తిన అనుమానాలు ఉద్యోగార్థుల్లో నమ్మకాన్ని దెబ్బతీశాయని పేర్కొన్నారు. అక్రమాలపై నిష్పక్షపాత దర్యాప్తు జరిపి.. బాధ్యులపై హోదాతో సంబంధం లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి ఏడాది పరీక్షల క్యాలెండర్ విడుదల, సాంకేతిక భద్రతతో పరీక్షల నిర్వహణ, సమయానికి ఆన్సర్ కీలు–ఓఎంఆర్ షీట్ల ప్రచురణ, బహుళస్థాయి జవాబు దారీతనం వంటి సంస్కరణలు చేపట్టనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. పేపర్ లీకేజీలు జాతీయ సమస్యగా మారాయని సోరెన్ పేర్కొన్నారు. గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ కూడా ప్రశ్నపత్రాల లీకేజీలు ప్రతిభావంతులైన విద్యార్థుల మనోధైర్యాన్ని దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# మధ్యప్రాచ్యంలో మళ్లీ ఉద్రిక్తతలు

## లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడుల్లో 11 మంది మృతి

**కైరో:** మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మళ్లీ తీవ్రరూపం దాల్చాయి. మార్చి నుంచి అదృశ్యమైన ముగ్గురు ఇరాన్ పైలట్లను ఖతార్ అదుపులో ఉంచిందని ఇరాన్ ఆరోపించగా.. ఆ వాదనను ఖతార్ ఖండించింది. మరోవైపు హోర్ముజ్ జలసంధిలో తమ ట్యాంకర్‌పై ఇరాన్ దాడి చేసిందని యూఏఈ ఆరోపించింది. యెమెన్‌లో హౌతీలు ఎర్ర సముద్రంలోని మొఖా ఓడరేవుపై క్షిపణులు ప్రయోగించారు. యుద్ధ విమానాలు కూలిపోయిన అనంతరం కనిపించకుండా పోయిన ముగ్గురు పైలట్లను ఖతార్ సైన్యం అదుపులో ఉంచిందని ఇరాన్ సాయుధ దళాలు ఆరోపించాయి. వారిని కుటుంబ సభ్యులు, ఇరాన్ అధికారులు కలవకుండా అడ్డుకుంటున్నారని పేర్కొంటూ అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సహాయం కోరింది. అయితే ఖతార్ ఈ ఆరోపణలను ఖండించింది. శోధన బృందాలు ఒక పైలట్ మృతదేహాన్ని గుర్తించాయని తెలిపింది. దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో 11 మంది మరణించారు. అన్సార్‌లోని ఓ ఇంటిపై జరిగిన దాడిలో ముగ్గురు చిన్నారులు సహా ఏడుగురు, డీర్ అల్–జహ్రానీలో నలుగురు మృతి చెందారు. పలువురు గాయపడ్డారు.

### మొఖా ఓడరేవుపై హౌతీల దాడి

యెమెన్‌లో ప్రభుత్వ ఆధీనంలోని మొఖా ఓడరేవుపై హౌతీలు ఆరు బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించారు. ఈ దాడిలో ఇద్దరు నౌకాదళ సిబ్బందితో సహా ముగ్గురు మరణించారు. ఓడరేవు కార్యకలాపాలను నిలిపివేశారు. హౌతీల దాడులు పెరగడం యెమెన్‌ను మరోసారి అంతర్యుద్ధం దిశగా నెట్టే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# ప్రపంచస్థాయి నాయకత్వం భారత్ సొంతం

- యువత దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి
- ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ :** భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణాలు ఉన్నాయని, అన్ని రంగాల్లో దూసుకుపోయే సామర్థ్యం ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి జాతినుద్దేశించి ప్రసంగించిన ఆయన.. యువత జనగణనలో చురుగ్గా పాల్గొని ఖచ్చితమైన సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. కేవలం గంట, రెండు గంటల సమయం కేటాయించినా దేశ భవిష్యత్ ప్రణాళికలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ, పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామని ప్రకటించారు. సాయుధ నక్సలిజాన్ని నియంత్రించినప్పటికీ 'దిమాగీ నక్సల్స్' రూపంలో కొత్త సవాళ్లు ఉన్నాయని, వారిని గుర్తించి ఏకాకిని చేయాలని సూచించారు. తయారీ, వ్యవసాయం, సాంకేతికత, మౌలిక వసతులు, రక్షణ, గ్రీన్, బ్లూ ఎకానమీ, సాఫ్ట్‌పవర్ రంగాలతో 'సప్తధార' అభివృద్ధి రోడ్‌మ్యాప్‌ను ప్రకటించారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లుకు ప్రతిపక్షాలు సహకరించాలని కోరారు. భారత్ స్వయం సమృద్ధి సాధించి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలని, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. సెమీకండక్టర్ ప్లాంట్లు, హైడ్రోజన్ రైలు, సౌర విద్యుత్, అణు ఇంధనం, పైప్‌లైన్ గ్యాస్ వంటి రంగాల్లో సాధిస్తున్న పురోగతిని వివరించారు. ఇదిలా ఉండగా, ఎర్రకోట స్వాతంత్ర్య వేడుకలకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే గైర్హాజరయ్యారు.

### ప్రత్యేక ఆకర్షణగా మోదీ వస్త్రధారణ

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎరుపు రంగుతో కూడిన సాంప్రదాయ రాజస్థానీ 'బాంధనీ' తలపాగాను ధరించి ఆకట్టుకున్నారు. ఈ తలపాగాకు జతగా తెల్లటి కుర్తా, చాక్లెట్ గోధుమరంగు వెస్ట్‌కోట్ జాకెట్ ధరించారు. దేశభక్తిని చాటేలా జేబులో జాతీయ జెండా రంగులైన కాషాయం, తెలుపు, ఆకుపచ్చతో కూడిన 'పాకెట్ స్క్వేర్'ను ప్రత్యేకంగా అలంకరించుకున్నారు. రాజస్థాన్, గుజరాత్‌లో బాంధనీ వస్త్రకళకు ప్రత్యేక గుర్తింపు ఉంది. చిన్న చిన్న వస్త్రాలను దారంతో కట్టి (టై–అండ్–డై) రంగులు అద్దే విధానంలో ఈ డిజైన్లు రూపొందుతాయి. ఆ దారాలు తొలగించిన తర్వాత వస్త్రంపై చుక్కలు, ఆకృతులు కనిపిస్తాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మోదీ ధరించే తలపాగాలు ఏటా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. 2025లో ఆయన కాషాయ తలపాగా, తెల్లటి కుర్తాతో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.

# ఒలింపిక్స్‌లో ప్రతి క్రీడలో భారత భాగస్వామ్యం ఉండాల్సిందే

**న్యూఢిల్లీ :** స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ భారత క్రీడా రంగానికి ప్రతిష్ఠాత్మక లక్ష్యాన్ని నిర్దేశించారు. 2036లో జరిగే ఒలింపిక్స్‌లో ప్రతి క్రీడలో భారత భాగస్వామ్యం ఉండేలా చూసుకోవాలన్నారు. ఇందులో భాగంగా ప్రతిభ ఉన్న వారిని గుర్తించి, వారికి మెరుగైన శిక్షణ, సౌకర్యాలు అందించేందుకు జాతీయస్థాయి లో టాలెంట్ ఐడెంటిఫికేషన్ ప్రోగ్రామ్‌ను ప్రకటించా రు. క్రీడా ప్రపంచంలో భారత్ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటోంది. ప్రపంచవేదికలపై మన జాతీయ గీతాన్ని తరచూ వింటుంటాం. మన మువ్వన్నెల జెండా ఎగరవేయడం చూస్తున్నాం. టాప్స్(÷జీసణ౹బి క్షపూతిఇ ఖనీటతిబీప ÷ఇఠ౹ప౹) గొప్ప విజయాన్ని సాధించింది. ఖేలో ఇండియా గేమ్స్, యూనివర్సిటీ గేమ్స్, బీచ్ గేమ్స్, వింటర్ గేమ్స్, స్పోర్ట్స్ మెడిసిన్, స్పోర్ట్స్ న్యూట్రిషన్ ఇలా ఏ రంగంలోనైనా భారతదేశం వేగంగా దూసుకుపోతోంది. 2036లో ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు మనం డా పోటీపడుతున్నాం. 2030లో కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇస్తున్నాం. ఒలింపిక్స్‌లో దాదాపు 40 క్రీడాంశాలు, సుమారు 350 ఈవెంట్లు ఉంటాయి. అయితే చాలా క్రీడల్లో కనీస అర్హత సాధించలేక పోతున్నందున.. మూడింట రెండొంతుల గేమ్స్‌లో మనం పోటీ డా పడలేక పోతున్నాం. 2036లో మనం కనీసం మూడు వంతుల ఈవెంట్లలో పాల్గొనాలని నిర్ణయించుకు న్నాం. టాలెంట్ హంట్‌తో దేశంలోని ప్రతిచోట నుంచి 5 నుంచి 15 ఏళ్ల వయసు గల ప్రతిభావంతులను గుర్తిస్తాం. వారు ప్రత్యేక శిక్షణ పొందుతారు' అని మోదీ వెల్లడించారు.



# 'వందేమాతరం'పై బీజేపీ–కాంగ్రెస్ వార్

## సోనియా, రాహుల్, ఖర్గే తీరుపై బీజేపీ విమర్శలు

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో 'వందేమాతరం' ఆలాపన సమయంలో పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే వ్యవహరించిన తీరుపై బీజేపీ తీవ్ర విమర్శలు చేసింది. జాతీయ గీతం ఆలపిస్తున్న సమయంలో వారు శ్రద్ధగా ఉండకుండా మాట్లాడుకున్నారని, ఫోన్‌లో ఎవరినో సంప్రదించారని ఆరోపించింది. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ నాయకత్వం దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. బీజేపీ అధికార ప్రతినిధి, రాజ్యసభ సభ్యుడు సుధాంశు త్రివేది మాట్లాడుతూ.. 'వందేమాతరం' ఆలాపన సమయంలో సోనియా, రాహుల్, ఖర్గే శ్రద్ధ చూపలేదని ఆరోపించారు. ఇది 'వందేమాతరం' పట్ల కాంగ్రెస్ వైఖరిని వెల్లడిస్తోందని వ్యాఖ్యానించారు. బీజేపీ నేత బీఎల్ సంతోష్ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను 'ఎక్స్'లో పంచుకుని.. పూర్తి 'వందేమాతరం' ఆలాపనపై కాంగ్రెస్ నేతలు అసంతృప్తిగా ఉన్నట్లు కనిపిస్తోందని పేర్కొన్నారు.

### 'అడ్డుకునే ప్రయత్నమే జరగలేదు'

బీజేపీ ఆరోపణలను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఖండించారు. పూర్తి 'వందేమాతరం' ఆలాపనను అడ్డుకునే ప్రయత్నమే జరగలేదని స్పష్టం చేశారు. చాలాసేపు నిలబడి ఉన్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కుర్చీ ఏర్పాటు చేయాలని సోనియా గాంధీ సూచించారని వివరించారు. శనివారం ఇందిరా భవన్‌లో పూర్తి 'వందేమాతరం' ఆలాపించామని తెలిపారు. 1937లో మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్, మౌలానా ఆజాద్, నెహ్రూ తదితరుల సమక్షంలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో రవీంద్రనాథ్ ఠాగూర్ సూచన మేరకు 'వందేమాతరం' తొలి చరణాలను కాంగ్రెస్ సమావేశాల్లో ఆలపించాలని నిర్ణయించినట్లు రమేశ్ తెలిపారు.

# ఎర్రకోటపై జెండా ఎగరేసిన ప్రధాని మోడీ

## వరుసగా 13వసారి జెండా ఆవిష్కరణ

- తొలిసారిగా పూర్తిస్థాయి వందేమాతర గీతాలపన
- పూలవర్షం కురిపించిన వాయుసేన హెలికాప్టర్లు
- ప్రతి ఇంట్లో త్రివర్ణ పతాకం రెపరెపలు

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాజధాని ఢిల్లీలో ఎర్రకోటపై ప్రధాని మోదీ జాతీయ జెండా ఎగురవేశారు. ఢిల్లీలోని ఎర్రకోటపై మోదీ వరుసగా 13వ సారి జాతీయ జెండా ఎగురవేశారు. దేశ చరిత్రలో తొలిసారిగా వందేమాతరం గేయాన్ని పూర్తిగా ఈ వేడుకల్లో ఆలపించారు. అనంతరం జాతీయ గీతం 'జనగణమన'ను ఆలపించారు. ఆ సమయంలో వాయుసేన పూలవర్షం కురిపించింది. ఒక హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని.. మరొకటి 'వందేమాతరం' అని రాసి ఉన్న జెండాను మోసుకెళ్లాయి. 'వందేమాతరం' గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గతేడాది నవంబర్ 7 నుంచి ఏడాది పాటు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే జాతీయ గీతం 'జన గణ మన'తో పాటు వందేమాతరానికి ప్రభుత్వం సమాన హోదా కల్పిస్తూ చట్టం చేసింది. ఈ చట్టం ప్రకారం.. 'వందేమాతరం'ని అవమానించినా, ఆలపిస్తున్న సమయంలో ఆటంకం కలిగించినా ఇకపై చట్టరీత్యా నేరంగా పరిగణిస్తారు. స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రముఖ సెర్చ్ ఇంజిన్ సంస్థ గూగుల్ ప్రత్యేక డూడుల్‌ను రూపొందించింది. ఇది భారతీయ వస్త్ర కళలు, సంస్కృతీ సంప్రదాయాలు, వైవిధ్యాన్ని చాటిచెబుతోంది. 22 విభిన్న ప్రాంతీయ వస్త్ర సంప్రదాయాలను తెలియజేసే డిజైన్‌లు అందులో కనిపిస్తున్నాయి. చేతితో నేసిన ఈ వస్త్రాల డూడుల్ దేశవ్యాప్తంగా ఉన్న నేత కార్మికులు, రైతులు, బ్లాక్–ప్రింటర్ల సామూహిక శ్రమను ప్రతిబింబిస్తోంది. జెండా ఎగురవేయడానికి ముందు ప్రధాని మోదీ రాజ్‌ఘాట్ వద్ద మహాత్ముడికి నివాళులు అర్పించారు. అనంతరం ఎర్రకోట వద్ద గౌరవవందనం స్వీకరించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకలు ప్రారంభమైన సమయంలో వాయుసేన పూలవర్షం కురిపించింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున మోదీ జెండా ఎగురవేయడం ఇది 13వసారి కావడం విశేషం. జెండా ఎగురవేసిన అనంతరం ఆయన దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'ఈ రోజు మనమంతా 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంటున్నాం. ప్రతి హృదయంలో 'వందేమాతరం' ధ్వనిస్తోంది. ప్రతి ఇంట్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడుతోంది. కొత్త తీర్మానాలతో సరికొత్త ఉత్సాహంతో దేశం ముందుకు సాగుతోంది. గతంలో ఐదు బలహీన దేశాల జాబితాలో ఉన్న భారత్.. 12 ఏళ్ల తర్వాత ఇప్పుడు వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థగా మారింది' అని మోదీ అన్నారు.

# టీహెచ్‌డీసీ సొరంగ ప్రమాదం

## ఎనిమిదికి చేరిన మృతుల సంఖ్య

**ఉత్తరాఖండ్ :** చమోలి జిల్లా పిపల్‌కోటిలోని టీహెచ్‌డీసీ సొరంగంలో శుక్రవారం భారీ ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు బిర్హి నది సమీపంలో కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో నిర్మాణంలో ఉన్న సొరంగంలోకి పెద్దఎత్తున వరదనీరు, శిథిలాలు వచ్చి చేరాయి. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోగా.. మరో ముగ్గురు శిథిలాల కింద చిక్కుకుపోయారు. వారి కోసం సహాయక బృందాలను అధికారులు రంగంలోకి దించారు. భారీగా చేరిన నీరు, శిథిలాలను తొలగిస్తూ.. శనివారం మరో మృతదేహాన్ని వెలికితీశారు. దీంతో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది. మరోవైపు, శిథిలాల కింద చిక్కుకుపోయిన మరో ఇద్దరి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పందించారు. టీహెచ్‌డీసీ సొరంగంలోకి అకస్మాత్తుగా శిథిలాలు, నీరు చేరడంతో విధుల్లో ఉన్న కార్మికులు చిక్కుకుపోయారని తెలిపారు. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతిచెందగా.. చిక్కుకుపోయిన కార్మికుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వ జిల్లా యంత్రాంగంతో సహా అన్ని ఏజెన్సీలు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# పడిక్కల్ సూపర్ సెంచరీ

- తొలి టెస్టు తొలిరోజు అదరగొట్టిన టీమిండియా
- ఆకట్టుకున్న కేఎల్ రాహుల్
- తొలి రోజు ఆటలో భారత్ 288/2



**గాలే:** శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా తొలి రోజే ఆధిపత్యం చాటింది. దేవదత్ పడిక్కల్ (131 నాటౌట్) అద్భుత శతకంతో కదం తొక్కడంతో శనివారం ఆట ముగిసే సమయానికి భారత్ 2 వికెట్లకు 288 పరుగులు చేసింది. కేవలం 134 బంతుల్లోనే పడిక్కల్ తన తొలి అంతర్జాతీయ శతకాన్ని నమోదు చేశాడు. రిషభ్ పంత్ (27 నాటౌట్)తో కలిసి మూడో వికెట్‌కు అజేయంగా 52 పరుగులు జోడించాడు. చాలాకాలం తర్వాత టెస్టు జట్టులో చోటు దక్కించుకున్న పడిక్కల్ తన ఎంపికను సమర్థించుకున్నాడు. 2024లో ఆస్ట్రేలియాతో పెర్త్‌లో చివరిసారిగా టెస్టు ఆడిన అతడు.. అప్పటి నుంచి వచ్చిన అనుభవాన్ని గాలేలో సమర్థంగా ఉపయోగించుకున్నాడు. ఆరంభంలో దూకుడుగా బ్యాటింగ్ చేసిన పడిక్కల్.. ఆ తర్వాత పరిస్థితులకు అనుగుణంగా ఇన్నింగ్స్‌ను చక్కదిద్దుకున్నాడు. స్పిన్నర్లను లక్ష్యంగా చేసుకుని స్వీప్‌లు, కవర్ డ్రైవ్‌లతో పాటు ట్రాక్‌పైకి వచ్చి ఆడిన షాట్లతో పరుగుల వరద పారించాడు. కేఎల్ రాహుల్ (77)తో కలిసి పడిక్కల్ రెండో వికెట్‌కు 150 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. 127 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసిన రాహుల్.. తనదైన శైలిలో సంయమనంతో బ్యాటింగ్ చేశాడు. అయితే చివరి సెషన్‌లో కండరాల నొప్పి వేధించడంతో రిటైర్డ్‌హర్ట్‌గా మైదానం వీడాడు. అంతకు ముందు లహిరు కుమార వేగానికి రాహుల్ కొన్ని సందర్భాల్లో ఇబ్బంది పడ్డాడు.

## జైస్వాల్ రనౌట్

ఒక దశలో భారత్‌కు అనూహ్య ఎదురుదెబ్బలు తగిలాయి. రాహుల్‌తో సమన్వయ లోపం కారణంగా యశస్వి జైస్వాల్ (37) రనౌటయ్యాడు. బంతిని ఆపే క్రమంలో బౌలర్‌తో ఢీకొని జైస్వాల్ బ్యాలెన్స్ కోల్పోవడంతో ఇద్దరు బ్యాటర్లు నాన్‌స్ట్రైకర్ ఎండ్‌కు చేరుకున్నారు. అనంతరం కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను ప్రభాత్ జయసూర్య పెవిలియన్‌కు పంపాడు. బంతిని ముందుకొచ్చి లాఫ్ట్ చేయబోయిన గిల్.. లహిరు ఉదార చేతికి చిక్కాడు.

## ఆటకు అంతరాయం

తొలిరోజు వర్షం కారణంగా సుమారు 1 గంట 20 నిమిషాల పాటు ఆటకు అంతరాయం కలిగింది. అయినప్పటికీ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న పిచ్‌పై భారత బ్యాటర్లు లంక బౌలర్లపై ఒత్తిడి కొనసాగించారు.

## అరుదైన ఘనత

టెస్టుల్లో తొలి సెంచరీ చేసిన టీమిండియా బ్యాటర్ దేవదత్ పడిక్కల్ అరుదైన ఘనత సాధించాడు. భారత క్రికెట్ చరిత్రలో స్వాతంత్ర్య దినోత్సవం రోజున టెస్టుల్లో శతకం చేసిన తొలి బ్యాటర్‌గా పడిక్కల్ రికార్డు సృష్టించాడు. ఇక.. స్వాతంత్ర్య దినోత్సవం రోజున సెంచరీ చేసిన తొలి భారత బ్యాటర్ విరాట్ కోహ్లి. 2019లో వెస్టిండీస్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో విరాట్ (114*; 99 బంతుల్లో) శతకం చేశాడు. పోర్ట్ ఆఫ్ స్పెయిన్ వేదికగా జరిగిన ఆ మ్యాచ్ ఆగస్టు 14న ప్రారంభమైనప్పటికీ భారత కాలమానం ప్రకారం ఆగస్టు 15 తెల్లవారుజామున కోహ్లి ఈ సెంచరీని పూర్తి చేశాడు. గణతంత్ర దినోత్సవం రోజున టెస్టుల్లో తొలి సెంచరీ చేసిన రికార్డు కూడా కోహ్లి పేరిటే ఉంది. 2012లో ఆస్ట్రేలియాపై ఈ ఘనత సాధించాడు.



# హాకీ ప్రపంచకప్‌లో అదరగొట్టిన భారత్

- తొలి మ్యాచ్‌లో వేల్స్‌పై 3–1 తేడాతో విజయం

**ఆమ్‌స్టెల్‌వీన్ (నెదర్లాండ్స్):** స్వాతంత్ర్య దినోత్సవ వేళ భారత హాకీ జట్టు ప్రపంచకప్ వేటను ఘన విజయంతో ఆరంభించింది. పూల్–డిలో శనివారం జరిగిన మ్యాచ్‌లో వేల్స్‌ను 3–1తో ఓడించింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ రెండు పెనాల్టీ కార్నర్లను గోల్స్‌గా మలచగా.. సంజయ్ మరో గోల్ కొట్టాడు. తొలి మూడు క్వార్టర్లలో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన భారత్ 3–0 ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే చివరి క్వార్టర్‌లో వేల్స్ ఓ గోల్ చేయడంతో భారత్ క్లీన్‌షీట్ కోల్పోయింది. సుమారు 10 వేల మంది ప్రేక్షకుల సామర్థ్యం ఉన్న వాగెనర్ స్టేడియంలో భారత అభిమానుల హర్షధ్వానాల మధ్య మ్యాచ్ సాగింది. 1975లో ప్రపంచకప్‌లో స్వర్ణం సాధించిన తర్వాత మరో పతకం కోసం ఎదురుచూస్తున్న భారత్.. ఈసారి విజయంతో ఖాతా తెరిచింది. మ్యాచ్ ఆరంభంలో వేల్స్ దూకుడుగా ఆడింది. రెండో నిమిషంలోనే భారత సర్కిల్‌లోకి చొచ్చుకొచ్చిన ఆ జట్టు.. జాక్ ప్రిచర్డ్ ద్వారా గోల్‌కు ప్రయత్నించింది. ఫ్రెడ్ న్యూబోల్డ్ పాస్‌ను అందుకున్న ప్రిచర్డ్ షాట్‌ను గోల్‌కీపర్ సూరజ్ కర్కేరా అడ్డుకున్నాడు. రీబౌండ్‌పై న్యూబోల్డ్ చేసిన ప్రయత్నం బార్‌పై నుంచి వెళ్లింది. ఐదో నిమిషంలోనూ న్యూబోల్డ్ మరోసారి పరీక్ష పెట్టినా కర్కేరా సమర్థంగా నిలిచాడు.

## సంజయ్ మెరుపు డ్రాగ్‌ఫ్లిక్

వేల్స్ దాడికి భారత్ కౌంటర్ అటాక్‌తో బదులిచ్చింది. ఏడో నిమిషంలో హార్దిక్ సింగ్ పెనాల్టీ కార్నర్ సాధించాడు. హర్మన్‌ప్రీత్ మైదానంలో లేకపోవడంతో సంజయ్ తొలి ప్రయత్నం విఫలమైంది. బంతి వేల్స్ తొలి రషర్ కాలికి తగలడంతో భారత్‌కు మరో పెనాల్టీ కార్నర్ లభించింది. ఈసారి సంజయ్ అవకాశం వదల్లేదు. ఎనిమిదో నిమిషంలో శక్తివంతమైన డైరెక్ట్ డ్రాగ్‌ఫ్లిక్‌తో బంతిని గోల్‌లోకి పంపి భారత్‌ను 1–0 ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. 11వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను హర్మన్‌ప్రీత్ సింగ్ తనదైన శైలిలో బలమైన డ్రాగ్‌ఫ్లిక్‌తో గోల్‌గా మలిచాడు. దీంతో భారత్ ఆధిక్యం 2–0కు చేరింది. వేల్స్ ప్రతిదాడులకు దిగినా హర్మన్‌ప్రీత్ నేతృత్వంలోని భారత రక్షణ గోడను ఛేదించలేకపోయింది. మూడో క్వార్టర్‌లోనూ భారత్ అదే జోరును కొనసాగించింది. వేల్స్‌పై ఒత్తిడి పెంచుతూ 42వ నిమిషంలో పెనాల్టీ కార్నర్ సాధించింది. నిమిషం తర్వాత హర్మన్‌ప్రీత్ మరోసారి తన సత్తా చాటాడు. ఎడమ వైపు నుంచి తక్కువ ఎత్తులో శక్తివంతమైన ఫ్లిక్‌తో బంతిని గోల్‌లోకి పంపి భారత్ ఆధిక్యాన్ని 3–0కు పెంచాడు. అద్భుత ప్రదర్శన చేసిన హర్మన్‌ప్రీత్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా ఎంపికయ్యాడు. 56వ నిమిషంలో వేల్స్ ఎట్టకేలకు ఖాతా తెరిచింది. భారత గోల్ ముందు ఏర్పడిన గందరగోళంలో బంతి నెట్‌లోకి వెళ్లింది.

# గాయాలు వేధించినా ఇలాగే ఆడతాం

- స్వదేశీ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో మెరుగైన ప్రదర్శనే లక్ష్యం
- తొలి నాలుగు షాట్లే కీలకం.. ఒక్కో మ్యాచ్‌పై దృష్టి
- సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి–చిరాగ్ శెట్టి



**న్యూఢిల్లీ:** భుజం గాయం పదేపదే వేధిస్తున్నా తమ దూకుడైన ఆటతీరును మార్చుకునే ప్రసక్తే లేదని భారత స్టార్ పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి–చిరాగ్ శెట్టి స్పష్టం చేసింది. తొలిసారి స్వదేశంలో జరుగుతున్న ప్రపంచ చాంపియన్‌షిప్‌లో మెరుగైన పతకం సాధించడమే లక్ష్యమని తెలిపింది. కొన్నేళ్లుగా భుజం సమస్యతో బాధపడుతున్న సాత్విక్.. మంచి టోర్నీ ఆడి లయ అందుకున్న ప్రతిసారీ గాయం తిరగబడటం ఇబ్బందిగా మారిందన్నాడు. సింగపూర్ ఓపెన్ సూపర్ 750లో టైటిల్ గెలిచిన తర్వాత ఇండోనేషియా, జపాన్ ఓపెన్‌లలో గాయం కారణంగా మ్యాచ్ మధ్యలోనే వైదొలిగామని గుర్తుచేశాడు. శరీరాన్ని గౌరవిస్తూ ఈ పరిస్థితిని ఎదుర్కొంటామని చెప్పాడు. గాయం కారణంగా ఆటతీరులో మార్పులు చేయడం లేదని సాత్విక్ స్పష్టం చేశాడు. వేగంగా, దూకుడుగా ఆడటమే తమ శైలి అని.. కెరీర్ ఆరంభం నుంచి దానికే కట్టుబడి ఉన్నామని చెప్పాడు. పురుషుల డబుల్స్‌లో పోటీ తీవ్రంగా మారిందని చిరాగ్ పేర్కొన్నాడు. సర్వ్ చేసినా, రిసీవ్ చేసినా ర్యాలీ ప్రారంభంలోని తొలి నాలుగు షాట్లే కీలకమని, ఆరంభంలోనే ఆధిపత్యం సాధిస్తే మ్యాచ్‌ను నియంత్రించవచ్చని తెలిపాడు. సింగపూర్ ఓపెన్‌లో ఇదే వ్యూహం తమకు ఫలించిందన్నాడు. కోచ్ టాన్‌తో శిక్షణ, వ్యూహాల్లో పెద్దగా మార్పులేదని సాత్విక్ తెలిపాడు. గాయం నుంచి తిరిగి వస్తున్నందున వీలైనంత త్వరగా లయ అందుకోవడమే సవాల్ అని చెప్పాడు. అంచనాలు పెంచుకోకుండా ఒక్కో మ్యాచ్‌పై దృష్టి పెట్టాలని కోచ్ సూచించినట్లు వెల్లడించాడు. ప్రపంచ నంబర్‌వన్ కిమ్ వోన్ హో–సియో సియుంగ్ జేతో పాటు ఫజర్ అల్ఫియాన్–ఫిక్రీ, గోహ్ స్జె ఫీ–నూర్ ఇజుద్దీన్ వంటి జోడీల నుంచి గట్టి పోటీ ఉంటుందని పేర్కొన్నాడు. స్వదేశంలో ప్రపంచ చాంపియన్‌షిప్ జరగడం ఒత్తిడిగా భావించడం లేదని సాత్విక్ చెప్పాడు. 2009లో హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ చాంపియన్‌షిప్‌ను ప్రేక్షకుడిగా చూసిన తాను.. ఇప్పుడు అదే దేశంలో ఆటగాడిగా బరిలోకి దిగడం ప్రత్యేక అనుభూతిగా పేర్కొన్నాడు.




## నైకా స్టీల్ హామీదారుకు దివాలా సెగ

- యూకో బ్యాంక్ బకాయిలపై ఎన్‌సీఎల్‌ఏటీ కీలక తీర్పు
- రూ.40 కోట్ల హామీ పరిమితికి వడ్డీ అదనం
- 2017 హామీ 2018 రుణాలకూ వర్తిస్తుందని స్పష్టీకరణ

**న్యూఢిల్లీ:** నైకా స్టీల్ వ్యక్తిగత హామీదారు అసిఫ్ అహ్మద్ సిద్ధిఖీపై దివాలా ప్రక్రియ ప్రారంభించాలన్న ఎన్‌సీఎల్‌టీ ఆదేశాలను జాతీయ కంపెనీ లా అప్పిలేట్ ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్ఏటీ) సమర్థించింది. యూకో బ్యాంక్ దాఖలు చేసిన పిటిషన్‌ను అనుమతిస్తూ ఎన్‌సీఎల్‌టీ ఇచ్చిన ఉత్తర్వులపై సిద్ధిఖీ చేసిన అప్పీల్‌ను కొట్టివేసింది. 2017లో ఇచ్చిన తన వ్యక్తిగత హామీ రూ.40 కోట్లకే పరిమితమని, 2018లో రుణ సదుపాయాలను పునరుద్ధరించినప్పుడు కొత్త హామీ పత్రం తీసుకోలేదని సిద్ధిఖీ వాదించారు. అయితే 2017 హామీ కొనసాగింపు స్వభావం కలిగిందని, 2018 రుణ పునరుద్ధరణ పత్రంపై ఆయన స్వయంగా సంతకం చేసినందున ఆ హామీ వర్తిస్తుందని ఎన్‌సీఎల్ఏటీ స్పష్టం చేసింది. హామీ పత్రంలో అసలు బాధ్యత రూ.40 కోట్లకు పరిమితమైనప్పటికీ.. డిమాండ్ తేదీ నుంచి 12.70 శాతం వార్షిక వడ్డీ చెల్లించాల్సి ఉన్నందున మొత్తం బకాయి ఆ పరిమితిని మించవచ్చని తెలిపింది. బ్యాంకు 2023, 2024లో వరుసగా రూ.51.76 కోట్లు, రూ.96.23 కోట్ల బకాయిలకు డిమాండ్ నోటీసులు జారీ చేసింది. ఎంఎస్ఎంఈ పునరుద్ధరణకు సంబంధించిన ఆర్‌బీఐ విధానాన్ని ముందుగా అనుసరించకపోవడం దివాలా ప్రక్రియకు అడ్డంకి కాదని ట్రైబ్యునల్ పేర్కొంది. ఐబీసీ మారటోరియం వ్యక్తిగత హామీదారులకు వర్తించదని, పరిష్కార ప్రణాళిక ఆమోదమైనా హామీదారు బాధ్యత కొనసాగుతుందని సుప్రీంకోర్టు తీర్పులను ఉటంకిస్తూ స్పష్టం చేసింది.

# టాటా సన్స్ ఏజీఎంకు బ్రేక్?

- 18న జరగాల్సిన సమావేశంపై అనిశ్చితి
- సర్ రతన్ టాటా ట్రస్ట్ ప్రతినిధిని నామినేట్ చేయలేని పరిస్థితి
- మహారాష్ట్ర ఛారిటీ కమిషనర్ ఆంక్షలతో బోర్డు భేటీకి అవకాశం లేకపోవడమే కారణం
- కోరం లేకపోతే ఏజీఎంను వాయిదా వేసే అవకాశం
- చంద్రశేఖరన్ పదవీకాలం, వారసుడి ఎంపికపై కీలక నిర్ణయాలు పెండింగ్



**న్యూఢిల్లీ:** టాటా గ్రూప్ హోల్డింగ్ సంస్థ టాటా సన్స్ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం)పై ఉత్కంఠ నెలకొంది. ఈ నెల 18న జరగాల్సిన సమావేశం వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. టాటా సన్స్‌లో 23.56 శాతం వాటా కలిగిన సర్ రతన్ టాటా ట్రస్ట్ (ఎస్‌ఆర్‌టీటీ) తన ప్రతినిధిని నామినేట్ చేయలేని పరిస్థితి ఏర్పడటమే ఇందుకు కారణం. మహారాష్ట్ర ఛారిటీ కమిషనర్ విధించిన నియంత్రణలతో ట్రస్ట్ బోర్డు సమావేశం నిర్వహించలేకపోతోంది. టాటా సన్స్ మాత్రం ఏజీఎం తేదీలో మార్పుపై ఇప్పటివరకు వాటాదారులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. నిర్ణీత తేదీన సమావేశాన్ని నిర్వహించేందుకు ప్రయత్నించి, అవసరమైన కోరం లేకపోతే వాయిదా వేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## ప్రతినిధి నామినేషన్ కీలకం

టాటా సన్స్ ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌లోని ఆర్టికల్ 86 ప్రకారం.. సర్ రతన్ టాటా ట్రస్ట్, సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్ (ఎస్‌డీటీటీ) కలిసి ఒక ప్రతినిధిని నామినేట్ చేయాలి. ఈ రెండు ట్రస్టులకు కలిపి టాటా సన్స్‌లో 40 శాతానికి పైగా వాటా ఉన్నప్పుడు ఆ ప్రతినిధి ఏజీఎం కోరం కోసం తప్పనిసరిగా ఉండాలి. టాటా సన్స్‌లో ఎస్‌ఆర్‌టీటీకి 23.56 శాతం, ఎస్‌డీటీటీకి 27.98 శాతం వాటా ఉంది. రెండు ట్రస్టులకు కలిపి దాదాపు 66 శాతం వాటా ఉండటంతో ఈ నిబంధన వర్తిస్తుంది. ఏజీఎంకు కనీసం ఐదుగురు సభ్యులు వ్యక్తిగతంగా హాజరు కావాల్సి ఉండగా.. ఈ రెండు ట్రస్టులు సంయుక్తంగా నామినేట్ చేసిన ప్రతినిధి వారిలో ఒకరై ఉండాలి.

## ఛారిటీ కమిషనర్ ఆంక్షలతో చిక్కు

ఎస్‌ఆర్‌టీటీ బోర్డు సమావేశం నిర్వహించకుండా మహారాష్ట్ర ఛారిటీ కమిషనర్ మేలో ఆదేశాలు జారీ చేశారు. ట్రస్ట్ బోర్డు కూర్పు మహారాష్ట్ర పబ్లిక్ ట్రస్ట్స్ చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా ఉందా అనే అంశంపై విచారణ జరుగుతోంది. దీంతో ఎస్‌ఆర్‌టీటీ తన బోర్డు సమావేశం నిర్వహించి ఏజీఎం కోసం ప్రతినిధిని నామినేట్ చేయలేకపోతోంది. 2025లో సవరించిన చట్టంలోని సెక్షన్ 30ఏ(2) ప్రకారం.. ఒక ట్రస్ట్ బోర్డులో జీవితకాల లేదా శాశ్వత ట్రస్టీల సంఖ్య మొత్తం బోర్డు సభ్యుల్లో 25శాతానికి మించకూడదు. ఎస్‌ఆర్‌టీటీకి ఆరుగురు ట్రస్టీలు ఉండగా.. జిమ్మీ నావల్ టాటా, జహంగీర్ హెచ్‌సీ జహంగీర్, నోయెల్ నావల్ టాటా అనే ముగ్గురు జీవితకాల ట్రస్టీలుగా ఉన్నారని, ఇది 50 శాతమని పేర్కొంటూ ఫిర్యాదు దాఖలైంది.

## టాటా ట్రస్టుల వాదన ఇదీ..

అయితే ఈ సవరణ తమకు వర్తించదని టాటా ట్రస్టులు వాదిస్తున్నాయి. 2025 సెప్టెంబర్ 1న సవరణ అమల్లోకి రాకముందే నియమించిన శాశ్వత ట్రస్టీలకు కొత్త నిబంధనను వర్తింపజేయలేమని పేర్కొన్నాయి. ఛారిటీ కమిషనర్ మేలో ఇచ్చిన ఆదేశాలను కూడా ఏకపక్షంగా జారీ చేసినవిగా అభివర్ణించాయి. ఇదిలా ఉండగా.. ఎస్‌ఆర్‌టీటీ ట్రస్టీ, టాటా ట్రస్టుల వైస్ చైర్మన్ విజయ్ సింగ్ ఈ వారం పదవి నుంచి తప్పుకున్నారు. ఆగస్టు 14తో ఆయన పదవీకాలం ముగియగా.. పునర్నియామకాన్ని కోరడం లేదని తెలిపారు.

## చంద్రశేఖరన్ కొనసాగింపుపైనా ప్రభావం

ఈ ఏజీఎంలో టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ డైరెక్టర్ పదవికి సంబంధించిన అంశాన్ని కూడా పరిశీలించాల్సి ఉంది. ఫిబ్రవరిలో ప్రస్తుత పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో మరోసారి పదవి చేపట్టబోనని చంద్రశేఖరన్ ఇప్పటికే నిర్ణయించుకున్నారు. ఆయన వారసుడిని ఎంపిక చేసేందుకు టాటా ట్రస్టులు ప్యానెల్ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించాయి. ఏజీఎం కోరం లేక వాయిదా పడితే.. చట్టబద్ధంగా తదుపరి ఏజీఎం జరిగే వరకు చంద్రశేఖరన్ డైరెక్టర్‌గా కొనసాగుతారని సమాచారం.

## పాలనా వ్యవస్థకు పరీక్ష

టాటా సన్స్‌లో శాపూర్‌జీ పల్లోంజీ కుటుంబానికి సుమారు 18.37 శాతం వాటా ఉంది. టాటా ట్రస్టులు మాత్రం సంస్థలో మెజారిటీ వాటాను నియంత్రిస్తున్నాయి. దీంతో ట్రస్టుల అంతర్గత పాలనా వివాదం ఇప్పుడు టాటా గ్రూప్ ప్రధాన హోల్డింగ్ సంస్థ కార్యకలాపాలపైనా ప్రభావం చూపుతోంది. ఎస్‌ఆర్‌టీటీ పాలనా వివాదానికి పరిష్కారం లభిస్తే ఏజీఎం సమస్య కూడా త్వరగా పరిష్కారమయ్యే అవకాశం ఉంది. జీవితకాల ట్రస్టీలు తమ ప్రస్తుత హోదాను వదిలి, సవరించిన చట్టానికి అనుగుణంగా నిర్ణీత కాలపరిమితితో తిరిగి ట్రస్టీలుగా నియమించుకోవడం ఒక మార్గంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం.

# స్కార్పియో లైఫ్‌స్టైలర్ పికప్!

- వచ్చే ఏడాది మార్కెట్‌లోకి.. రూ.19.79 లక్షలులోపే ప్రారంభ ధర
- మూడు వేరియంట్లలో లభ్యం కానున్న వాహనం
- సాంకేతికత, భద్రత, సౌకర్యాలకు ప్రాధాన్యం
- ఈ నెల 26నుంచి 'బీఈ 6–స్పోర్టెక్' డెలివరీలు ప్రారంభం



**ముంబై:** అంతర్జాతీయ మార్కెట్ల కోసం అభివృద్ధి చేసిన లైఫ్‌స్టైల్ పికప్ ట్రక్‌ను భారత్‌లో 'మహీంద్రా స్కార్పియో లైఫ్‌స్టైలర్' పేరుతో వచ్చే ఏడాది ఏప్రిల్‌లోపు విడుదల చేయనున్నట్లు మహీంద్రా అండ్ మహీంద్రా ప్రకటించింది. దీని ఎక్స్–షోరూమ్ ప్రారంభ ధర రూ.19.79 లక్షల కంటే తక్కువగా ఉండనుంది. సాంకేతికత, భద్రత, సౌకర్యాల్లో రాజీపడకుండా మెరుగైన సామర్థ్యాన్ని అందించే వాహనాలకు దేశీయ మార్కెట్లో డిమాండ్ పెరుగుతోందని కంపెనీ అంచనా వేస్తోంది. 2023 ఆగస్టులో దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్‌లో కాన్సెప్ట్ రూపంలో తొలిసారి ప్రదర్శించిన ఈ పికప్‌ను అంతర్జాతీయ మార్కెట్లలో 'మహీంద్రా లైఫ్‌స్టైలర్' పేరుతో విక్రయించనున్నారు. మహీంద్రా ప్రపంచ విస్తరణలో ఇది కీలక అడుగని కంపెనీ పేర్కొంది. ముంబైలోని మహీంద్రా ఇండియా డిజైన్ స్టూడియోలో డిజైన్ చేసి, చెన్నైలోని మహీంద్రా రీసెర్చ్ వ్యాలీలో అభివృద్ధి చేసిన ఈ వాహనాన్ని వ్యాలీ, రీఫ్, ట్రెయిల్ ఎడిషన్లలో అందుబాటులోకి తీసుకురానున్నారు.

## వినియోగదారులే కేంద్రంగా..

రోజువారీ వినియోగానికి అవసరమైన సాంకేతికత, భద్రత, సౌకర్యాలతో పాటు వాహనం నుంచి కోరుకునే అసలైన సామర్థ్యాన్ని అందించే మోడళ్లపై వినియోగదారుల్లో ఆసక్తి పెరుగుతోందని మహీంద్రా ఆటోమోటివ్ డివిజన్ సీఈఓ నలినీకాంత్ గొల్లగుంట తెలిపారు. రాజీపడని ఎంపికల కోసం వినియోగదారుల్లో ఉన్న డిమాండ్ కంపెనీ విస్తరణకు అవకాశంగా మారుతోందన్నారు. పికప్ విభాగంపై అవగాహన పెంచడం, డీలర్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం, మెరుగైన యాజమాన్య అనుభవం అందించడంపై పెట్టుబడులు పెడుతున్నామని చెప్పారు. స్కార్పియో లైఫ్‌స్టైలర్ భారత్‌లో పికప్ విభాగంపై వినియోగదారుల అంచనాలను మార్చగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విదేశీ మార్కెట్లపైనా దృష్టి

మధ్యతరహా లైఫ్‌స్టైల్ పికప్ విభాగంలో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఇతర ఆఫ్రికా దేశాలు, మధ్యప్రాచ్యం, లాటిన్ అమెరికా మార్కెట్లలో అవకాశాలను మహీంద్రా పరిశీలిస్తోంది. ఇప్పటికే బలమైన ఉనికి ఉన్న దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా వంటి రైట్ హ్యాండ్ డ్రైవ్ మార్కెట్లపై మరింత దృష్టి పెట్టనుంది. లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్ మార్కెట్లతో పాటు ట్యునీషియా, చిలీ వంటి చిన్న మార్కెట్లలోనూ మంచి ఫలితాలు వస్తున్నాయని గొల్లగుంట తెలిపారు. అక్కడి డీలర్ నెట్‌వర్క్‌ను మరింత విస్తరించనున్నట్లు చెప్పారు.



# రెండేళ్లు నరకం అనుభవించా

తెరపై తనదైన నటనతో ప్రేక్షకులను అలరిస్తూ కుర్రకారును ఆకట్టుకునే నటి అనుపమ పరమేశ్వరన్ తన వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొన్న చేదు అనుభవాలను తాజాగా వెల్లడించారు. గత రెండేళ్లుగా నార్సిసిస్టిక్ అబ్యూజ్ (మానసిక వేధింపులు)ను ఎదుర్కొన్నానని, ఆ సమయంలో ప్రతి రాత్రి ఏడ్చేదాన్నని ఆమె తెలిపారు. ఇటీవల 'మనశ్శాంతి దక్కాలంటే కొన్ని డెడ్ఎండ్స్ దాటి ముందుకు వెళ్లాలి' అంటూ అనుపమ చేసిన సోషల్ మీడియా పోస్ట్ వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె ఆ పోస్ట్ వెనుక ఉన్న అసలు కారణాలను వెల్లడించారు. ఆ పోస్ట్ ఏదో ఒక రాత్రి ఆలోచనతో పెట్టింది కాదని, దాని వెనుక రెండేళ్ల మానసిక వేదన ఉందని చెప్పారు. తాను పూర్తిగా కోలుకుని, ధైర్యంగా నిలబడే స్థాయికి వచ్చిన తర్వాతే ఆ విషయాన్ని ప్రపంచంతో పంచుకున్నానని పేర్కొన్నారు. ఓ రిలేషన్‌షిప్‌లోకి వెళ్లిన తర్వాత అందంగా వికసించాల్సిన తాను రోజురోజుకూ బరువు తగ్గుతూ మానసికంగా కుంగిపోయానని, పరిస్థితి ఎంత దారుణంగా ఉన్నా బయటకు చెప్పుకోలేక ప్రతి రాత్రి ఏడ్చేదాన్నని తెలిపారు. తన పరిస్థితిని చూసి కొందరు నెగిటివ్ కామెంట్లు చేయగా, మరికొందరు తన బాధను అర్థం చేసుకున్నారని చెప్పారు. అయితే అసలు మానసిక వేధింపులను గుర్తించలేని మరో వర్గం ఉందని, అలాంటి వారికి అవగాహన కల్పించేందుకే తాను ఇప్పుడు నోరు విప్పుతున్నానని అనుపమ తెలిపారు. ఇన్‌స్టాగ్రామ్‌లో నటి మడోన్నా నార్సిసిస్టిక్ అబ్యూజ్ గురించి మాట్లాడిన ఓ వీడియోను చూసినప్పుడు తన శరీరం భయంతో వణికిపోయిందని, అప్పటివరకు తాను ఎదుర్కొంటున్న పరిస్థితికి ఒక పేరు ఉందని కూడా తెలియదని పేర్కొన్నారు. చాలాకాలం తర్వాత ఆ మానసిక గాయం నుంచి బయటపడి ఇప్పుడు కోలుకున్నానని, గతాన్ని ధైర్యంగా ఎదుర్కొనే స్థాయికి చేరుకున్నానని చెప్పారు. విషపూరితమైన బంధాల్లో చిక్కుకున్న వారు తమ పరిస్థితిని గుర్తించి సరైన సమయంలో బయటపడాలని, తన అనుభవం వారికి ఒక హెచ్చరికగా, ధైర్యంగా నిలవాలనే ఉద్దేశంతోనే ఈ విషయాలను బహిరంగంగా చెబుతున్నానని అనుపమ పరమేశ్వరన్ వెల్లడించారు.

# నేడు ఇరుముడి ప్రీరిలీజ్ వేడుక



మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'ఇరుముడి' శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనా లున్నా యి. కాగా, ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ ఒక క్రేజీ అనౌ న్స్ మెంట్ ఇచ్చారు. సినిమా విడు దల తేదీ దగ్గర పడు తుండ టంతో చిత్ర యూనిట్ ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఆగస్టు 16న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక వేదికగా 'ఇరుముడి' ప్రీ రిలీజ్ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. రవితేజ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'మల్లెపూల పల్లకి' పాటను విడుదల చేయనున్నారు. ఇప్పటి ఈ సినిమా నుంచి విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటూ యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది. భక్తి, కుటుంబ భావోద్వేగాలు, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రంలో ప్రియా భవాని శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది.

# ఓ కుటుంబ కథా చిత్రమ్.. విశ్వనాథ్ అండ్ సన్స్



కొన్నేళ్లుగా కుటుంబ కథలు అరుదుగా తెరకెక్కుతున్నాయి. అగ్ర కథానాయకులైతే అటువైపు దృష్టిపెట్టడమే మానేశారు. ఈమధ్యే మళ్లీ ఆ కథలకు పూర్వ వైభవం వస్తున్నట్టు అనిపిస్తోంది. పలువురు యువ దర్శకులు కుటుంబ కథలపై మళ్లీ దృష్టిపెడుతున్నారు. దర్శకుడు వెంకీ అట్లూరి తమిళ కథానాయకుడు సూర్యతో 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమా ద్వారా అదే ప్రయత్నం చేశారు. సంజయ్ విశ్వనాథ్ (సూర్య) ఓ సంపన్న కుటుంబానికి చెందిన వారసుడు. పేరున్న వ్యాపారవేత్త అయినా, 40 ఏళ్లు వచ్చినా వివాహం చేసుకోడు. తల్లి (రాధిక శరత్‌కుమార్) మాత్రం పెళ్లి చేసుకోవాలని, వారసుడిని కని ఇవ్వాలని పోరు పెడుతుంటుంది. దాంతో అమెరికా వెళ్లి సరోగసి ద్వారా ఓ బాబుని కని ఇంటికి తీసుకొస్తాడు. కానీ ఊహించని రీతిలో ఆ చిన్నారి అనారోగ్యానికి గురవుతాడు. చికిత్స చేసే క్రమంలో ఆ చిన్నారికి కన్నతల్లి అవసరం ఏర్పడుతుంది. దాంతో ఆమెని వెతుక్కుంటూ మళ్లీ అమెరికా వెళతాడు సంజయ్ విశ్వనాథ్. మరి తన బాబుకు జన్మనిచ్చిన తల్లి దొరికిందా? ఇంతకీ ఆమె ఎవరు? అమెరికా నుంచి ఇండియాకి రావడానికి అంగీకరిస్తుందా? లేదా? సంజయ్ పెళ్లి విషయంలో తన తల్లి కోరికని నెరవేర్చాడా? సంజయ్ జీవితంలో మదన కామేశ్వరి అలియాస్ మ్యాడీ (మమిత బైజు) ఎలా వచ్చింది? తదితర విషయాలన్నీ హృద్యంగా చిత్రీకరించారు. ఇంటిల్లిపాదీ కలిసి ఆస్వాదించే స్వచ్ఛమైన వినోదం, భావోద్వేగాలున్న సినిమా ఇది. హృదయాల్ని హత్తుకునే ఓ కుటుంబ కథని తెరపైకి తీసుకొచ్చారు వెంకీ అట్లూరి. తన శైలి క్లాస్, పరిణతితో డిన రచనతో సూర్యలోని క్లాస్ నటుడిని ఆవిష్కరించిన తీరు ఈ సినిమాకి హైలైట్. హీరో హీరోయిన్ల మధ్య వయసు తేడా, సరోగసీ ద్వారా కన్న బిడ్డతో ముడిపడిన భావోద్వేగాలు ఈ కథకు కొత్తదనం తీసుకొచ్చాయి. సంజయ్ – మ్యాడీ కలిసినప్పటి నుంచి సినిమాలో సందడే సందడి. ముఖ్యంగా సంజయ్ తల్లితో కలిసి మ్యాడీ చేసే అల్లరి చాలా బాగుంటుంది. కొన్ని సున్నితమైన సన్నివేశాల్ని దర్శకుడు డీల్ చేసిన తీరు చాలా బాగుంటుంది. సూర్య, మ్యాడీ బంధం ఏ తీరానికి చేరుతుందన్న ఆసక్తిని రేకెత్తిస్తూ ద్వితీయార్థం మొదలవుతుంది. అయితే, కోర్ట్ సన్నివేశాలు, ఆ తర్వాత చోటు చేసుకునే నాటకీయ పరిణామాలతో వచ్చే సీన్లు పెద్దగా ఆకట్టుకోకపోగా కథ అక్కడక్కడే తిరుగుతున్నట్టు అనిపిస్తుంది. అంతలోనే రాధిక పాత్ర నేపథ్యంలో వచ్చే మలుపుతో కథ అనూహ్యంగా మరో దారిని తీసుకుంటుంది. దాంతో సినిమా కాస్త పక్కదారి పట్టినట్లు అనిపిస్తుంది. అంజలీదేవి (రవీనా టాండన్), ఆమె తురు, తల్లిదండ్రులతో ముడిపడిన సన్నివేశాల్లో కొన్ని భావోద్వేగాలు, నాజర్ పాత్రతో కొంత హాస్యం పండటం సినిమాకి కలిసొస్తుంది. ఈ కథకు ముగింపు డా క్లాస్‌గానే ఉంటుంది. ఇలాంటి కథలకు ఇదే సరైన ముగింపు అనిపిస్తుంది కానీ, మరింత హంగామా కోరుకునేవాళ్లకు అది సంతృప్తిని ఇవ్వకపోవచ్చు. సూర్యలోని క్లాస్ నటుడిని పూర్తిగా వాడుకున్న సినిమా ఇది. ఆయన పండించిన భావోద్వేగాలు సినిమాకి హైలైట్. మ్యాడీగా మమిత బైజు నటన ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణ. జీవీ ప్రకాశ్‌కుమార్ పాటలు, నేపథ్య సంగీతం సినిమాకి బలం. విజువల్స్ ఆకట్టుకుంటాయి. దర్శకుడు వెంకీ రచన, మాటలు చాలా బాగున్నాయి.

# అతీంద్రియ శక్తుల హర్రర్ స్టోరీ అగధ



ఈ వారం వరుస చిత్రాలు బాక్సాఫీస్‌క్కు కట్టాయి. వాటిలో 'అగధ' ఒకటి. చిన్నప్పుడే తల్లిదండ్రుల్ని కోల్పోయిన ఓ యువతి మహాదేవి (కామాక్షి భాస్కర్ల). బాబాయ్ (భానుచందర్) దగ్గర వాళ్ల పిల్లలతో కలిసే పెరుగుతుంది. అనుకోకుండా ఓ రోజు ఓ దైవ శక్తి కనిపించి ఆమెను ఓ కొత్త మార్గంలో నడిపిస్తుంది. అప్పట్నుంచి ఆ శక్తి చెంతనే గడుపుతూ పెరిగి పెద్దదవుతుంది. అక్కడికి ఓ సాధువు వచ్చి కొన్ని యంత్ర, తంత్ర విద్యల్ని నేర్పించి, వాటిని ప్రజల మంచి కోసం ఉపయోగించాలని కోరతాడు. అప్పట్నుంచి ప్రజల్ని వేధించే అతీత శక్తుల నుంచి కాపాడుతూ పేరు సంపాదిస్తుంది. అందు ఆ చుట్టు పక్కల ప్రాంతాల్లో మహాదేవి అంటే ఎంతో పేరు. అలాంటి మహాదేవిని పెంచిన బాబాయ్ కుటుంబానికి అగధ అనే అతీత శక్తి నుంచి ముప్పు ఏర్పడుతుంది. గర్భంతో ఉన్న బాబాయ్ తురు ఆత్మహత్య చేసుకుంటుంది. ఆమెతోపాటు మరిన్ని మరణాలూ చోటు చేసుకుంటాయి. దాంతో తన కుటుంబాన్ని కాపాడుకోవడానికని సొంతూరికి వెళ్లాక అక్కడ మహాదేవికి ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? ఇంతకీ అగధ ఎవరు?మహాదేవి కుటుంబాన్నే లక్ష్యంగా చేసుకోవడానికి కారణమేమిటి?దైవిక శక్తుల అండ ఉన్న మహాదేవికీ, అగధకీ మధ్య పోరాటం ఎలా సాగింది?ఎవరు గెలిచారన్నది చిత్ర కథ. చాలా రోజుల తర్వాత వలం భయాన్ని, థ్రిల్‌ని పంచడమే లక్ష్యంగా రూపొందిన సినిమానే... 'అగధ'. థ్రిల్లర్ సినిమాలకి తగ్గ వేగం ఇందులో కొరవడినా... ఆసక్తిని రేకెత్తించే కథా ప్రపంచంతోనూ, గాఢతతో డిన సన్నివేశాలతోనూ సినిమా చాలావరకు లక్ష్యాన్ని అందుకుందీ చిత్రం. దైవ శక్తికీ, చీకటి శక్తికీ మధ్య సాగే పోరాటం చాలా సినిమాల్లో చూసినా అగధ చుట్టూ మలిచిన హారర్ సన్నివేశాలు, ద్వితీయార్థంలో అనూహ్యమైన మలుపులు సినిమాని ప్రత్యేకంగా మార్చాయి. హత్యల వెనకున్న అసలు కారణాల్ని మహాదేవి తనకు తెలిసిన విద్యల్ని ఉపయోగిస్తూ పరిశోధించే తీరు సినిమాకి హైలైట్. అసలు గుహలో ఉన్న అగధ ఎవరనే అంశంతోపాటు, ఆ రోజు గుహలోపల ఏం జరిగిందనే విషయాల చుట్టూ సాగే ద్వితీయార్థంలో అనూహ్యమైన మలుపులు రక్తికట్టిస్తాయి. ముఖ్యంగా కథానాయకుడి పాత్రలో రెండో కోణం, అగధ ఆత్మ తరచూ ఎవరో ఒకరిలోకి దూరిపోయి చేసే హంగామా ఆకట్టుకుంటాయి. అయితే, కథలో ఒక దశ దాటిన తర్వాత ఇన్ని మలుపులా అనిపిస్తా యి. పతాక సన్నివేశాల్లో కాలయం త్రంతో ప్రతినా యకుడిని బంధీగా మార్చడమనే అంశం కొత్తగా ఉంటుంది. మొత్తంగా చాలా రోజుల తర్వాత పూర్తిస్థాయి హారర్ థ్రిల్లర్ సినిమా అనుభూ తిని పంచడంలో ఈ చిత్రం విజయం సాధించింది. కథకుడిగా కంటే దర్శ కుడిగా సినిమాపై ప్రభావం చూపిం చారు ఎం.ఎస్. రాజు. అతీత శక్తులతో డిన కథా నేపథ్యం ఆసక్తిని రేకెత్తించి నా, కథన రచన పాత పద్ధతుల్లోనే సాగింది. నిర్మాతగా ఆయన సినిమాల్లో కనిపించిన ప్రమాణా లకు తగ్గట్టు గానే, దర్శకు డిగా ఈ సినిమాని నాణ్యంగా తెరపైకి తీసుకొచ్చారు.

# విశ్రాంతిని ఎంజాయ్ చేస్తున్న రష్మిక మందన్న



టాలీవుడ్ ప్రముఖ నటి రష్మికా మందన్నా ప్రస్తుతం గాయం కారణంగా సినిమాలకు దూరంగా ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ రెస్ట్ సమయంలో తన ఆలోచనల్లో వచ్చిన మార్పుల గురించి ఆమె ఇన్‌స్టాగ్రావ్‌లో పంచుకున్న ఒక పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఎప్పుడూ తీరిక లేకుండా ఉరుకులు పరుగులతో బిజీగా గడిపేవారికి, ఒక్కసారిగా పనులు ఆపేసి విశ్రాంతి తీసుకోవడం మొదట్లో చాలా భయంగా అనిపిస్తుందని రష్మిక తెలిపారు. అయితే, తప్పనిసరి పరిస్థితుల్లో అలా విశ్రాంతి తీసుకోవాల్సి వస్తే.. గతంలో అలా పిచ్చివాళ్లలా పనుల వెన పరిగెత్తిన దినాలు ఇప్పుడు తలచుకుంటే మరింత భయంగా అనిపిస్తాయని, బహుశా జీవితం అంటే ఇదేమో అని ఆమె పేర్కొన్నారు. ఎలాంటి అలారాలు పెట్టుకోకుండా శరీరం కోరిన సమయానికి లేవడం, రోజుకు రెండు పూటల మితంగా భోజనం చేయడం, తన పెంపుడు కుక్క 'ఆరా'తో సమయం గడపడం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పుస్తకాలు చదవడం, పజిల్స్ చేయడం, ఇష్టమైన షోలు చూడటంతో పాటు పాత ఫోటోలు, వీడియోలను నెమరువేసుకుంటూ ప్రశాంతంగా గడుపుతున్నానని చెప్పారు. ఈ కష్టకాలంలో తాను త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ అభిమానులు, శ్రేయోభిలాషులు పంపిస్తున్న ప్రార్థనలకు, చూపుతున్న ప్రేమానురాగాలకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రవీంద్ర పుల్లె దర్శకత్వంలో వస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' చిత్ర షూటింగ్‌లో భాగంగా ఒక డ్యాన్స్ సీక్వెన్స్ చేస్తుండగా రష్మిక తుంటి భాగంలో గాయమైంది. వైద్యుల సూచన మేరకు ఆమె కొన్ని వారాల పాటు విశ్రాంతి తీసుకోవాల్సి రావడంతో ప్రస్తుతం పూర్తిగా ఇంటి పరిమితమయ్యారు.

# టాక్సిక్ కోసం కియారా చాలా కష్టపడింది



సినీ ప్రియులు ఎంతో ఎదురుచూస్తోన్న 'టాక్సిక్' మరికొన్నిరోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించిన ఈ సినిమా ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్‌ను ముంబయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా యశ్ మాట్లాడుతూ.. కియారాపై మరోసారి ప్రశంసలు కురిపించారు. కియార నిబద్ధత ఉన్న నటి. ఆమె ఈ సినిమా షూటింగ్‌కు వచ్చినప్పుడు నేను కొంచెం ఆందోళన పడ్డాను. ఎందుకంటే ఈ పాత్ర చాలా కఠినంగా ఉంటుంది. వర్షంలో తడిసే ఓ సన్నివేశం సులభంగా అయిపోతుందని అనుకున్నాం. కానీ, దానికి చాలా సమయం పట్టింది. ఆమె చాలా కష్టపడింది. ఆమె ప్రెగ్నెంట్ అని తెలిసిన తర్వాత డా అంతే అంకిత భావంతో సెట్స్‌కు వచ్చింది. నాతో పాటు గీతూ మోహన్‌దాస్ డా చాలా టెన్షన్ పడింది. మేమిద్దరం సెట్‌లో కియారకు బౌన్సర్లు, బాడీగార్డ్‌లుగా మారి జాగ్రత్తగా చూసుకున్నాం. ఆమె పడ్డ కష్టానికి తగిన గుర్తింపు కచ్చితంగా వస్తుంది. ఈ సినిమా ఆమె కెరీర్‌లోనే ప్రత్యేకంగా నిలుస్తుందని అన్నారు. ఇక ఇటీవల బెంగళూరులో జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లోనూ కియారను యశ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచి తాను ఎన్నో ఎదుర్కోవాల్సి వచ్చిందన్న యశ్.. ఎవరి మాటలనూ పట్టించుకోకుండా మనం చేయాల్సింది చేస్తూ వెళ్లడమేనని అన్నారు. ఇక ఈ సినిమా రన్‌టైమ్ 3 గంటల 11 నిమిషాలంటూ ప్రచారం జరుగుతోంది. సినిమాలో అధికంగా రక్తపాతం, యాక్షన్ సన్నివేశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. వీటిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. వీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ స్థాయిలో విడుదల కానున్న ఈ సినిమాలో యశ్‌కు జోడీగా నయనతార, కియారా అద్వాణీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి, తారా సుతారియా నటించారు.

Published And Owned By Adula Thirupathi, And Printed By Bommakanti Vinod Kumar, At Vangs Global Technologies Llp, #1-5-431/20/4, Jonnabanda, Old Alwal, Medchal Malkajgiri, Telangana - 500010. And Published From D. No.: 8-3-228/157/A/1a, Rehmath Nagar, Jawahar Nagar, Yousufguda, Hyderabad, Telangana - 500045. **Editor: Adula Thirupathi. PRGI Regd No: TGTEL/26/A6187**, Email: Prajanaava@Gmail.Com. Phone No: 99484 33277.